


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 343 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 17 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :343 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 17 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# వరద పోటుకు దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం

**గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు**

**పోలవరం ప్రాజెక్టుకు పోటెత్తిన గోదావరి వరద**

**వరద తాకిడికి దెబ్బతిన్న ఎగువ కాఫర్ డ్యాం**



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వరదలు మరోసారి దెబ్బతీశాయి. గత పది రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యాం పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. వరద ఉధ్ధృతికి కాఫర్ డ్యాంలో కొంత భాగం కోతకు గురైనట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ తీవ్రమైన ప్రవాహం కారణంగా ఎగువ కాఫర్ డ్యాంకు సుమారు 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతులో డ్యామేజ్ జరిగినట్టు తెలుస్తోంది.

కాగా, పోలవరం ఎగువ కాఫర్ డ్యాం దెబ్బతినడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022 ఆగస్టు నెలలో వచ్చిన భారీ వరదలకు కూడా ఇదే తరహాలో డ్యాంకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అదే సమస్య పునరావృతం కావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో రిపేర్లు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.



# సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్

- సీఎం చంద్రబాబు ప్రజలను ఘోరంగా మోసం చేశారని షర్మిల ఆరోపణ
- ఏడాది పాలనలో హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ధ్వజం
- ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మహిళలకు సాయం హామీలు గాలికి
- తల్లికి వందనం, రైతు పథకాలకు కోతలు పెట్టారని ఆరోపణ
- 14 నెలల తర్వాత బస్సు ఫ్రీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని, ఇది ప్రజలను ఘరానా మోసం చేయడమేనని ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. "సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యింది సీఎం చంద్రబాబు గారూ? 20 లక్షల ఉద్యోగాలు అన్నారు... ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3 వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా? అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది

వివరాలు 2లో..

# అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమే

- ప్రజలకు కృష్ణాష్టమి శు భాకాంక్షలు తెలిపిన జగన్
- ధర్మం నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతమని వ్యాఖ్య
- శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనమని ట్వీట్



పెన్ పవర్ డెస్క్: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర ట్వీట్ చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమని ఆయన పేర్కొన్నారు. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతం అని చెప్పారు. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనమని అన్నారు. ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

వివరాలు 2లో..

# 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభం
- సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం
- ఇది మహిళల స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక అన్న నారా లోకేశ్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని మహిళలకు కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తాజాగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ...

వివరాలు 2లో..

# కుక్కల ప్రేమికులు పేదలను దత్తత తీసుకుని వీధులను కుక్కలకు వదిలేయాలి

- వీధి కుక్కలపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు
- దేశ వ్యాప్తంగా చర్చ
- కుక్కల ప్రేమికులను మరోసారి టార్గెట్ చేసిన వర్మ



పెన్ పవర్ డెస్క్:వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యల అనంతరం దేశవ్యాప్తంగా వీధికుక్కల దాడుల ఘటనలపై తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఈసారి ఆయన కుక్కల ప్రేమికులను లక్ష్యంగా చేసుకుని తీవ్రమైన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన సంధించిన ప్రశ్నలు ప్రస్తుతం పెను దుమారం రేపుతున్నాయి."కుక్కలు మీకు

వివరాలు 2లో..

# ఏపీలో మరో అల్పపీడనం...

## రెండు అల్పపీడనాలతో విస్తారంగా వర్షాలు

- వాయవ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం
- రానున్న మూడు రోజులు కోస్తాంధ్రకు భారీ వర్షాలు
- రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు జల్లుల అంచనా
- మంగళవారం వరకు మత్స్యకారులకు వేటపై నిషేధం
- ఆదివారం పలు కోస్తా జిల్లాల్లో కుండపోత వర్షాలకు అవకాశం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ కీలక వర్ష సూచన జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో ఆగస్టు 18, సోమవారం నాటికి మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం

వివరాలు 2లో..

# బీహార్ లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టిన రాహుల్ గాంధీ



- బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓట్ అధికార్ యాత్ర' ప్రారంభం
- ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ తీవ్ర నిరసన
- 16 రోజుల పాటు రాష్ట్రంలోని 23 జిల్లాల్లో యాత్ర
- యాత్రకు మద్దతు ప్రకటించిన మహాగఠ్‌బంధన్ మిత్రపక్షాలు
- ఓట్ల తొలగింపును 'ఓట్‌బందీ'గా అభివర్ణించిన విపక్షాలు
- రాహుల్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఎన్నికల సంఘం

పెన్ పవర్ డెస్క్:బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఓటర్ల జాబితా నుంచి పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిని 'ఓట్‌బందీ'గా అభివర్ణిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన

వివరాలు 2లో..

# బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదు

## సుప్రీంకోర్టుకు కేంద్రం స్పష్టీకరణ

- బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువు విధించలేవని కేంద్రం స్పష్టీకరణ
- ఈ విషయంలో కోర్టులు జోక్యం చేసుకుంటే రాజ్యాంగ గందరగోళం తప్పదన్న కేంద్రం
- గడువు పెట్టడం వల్ల అత్యున్నత పదవుల గౌరవం తగ్గుతుందని ఆందోళన



పెన్ పవర్ డెస్క్:శాసనసభలు ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్లు ఆమోదముద్ర వేయ డానికి కాలపరిమితి విధించే అధికారం న్యాయస్థానాలకు లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటే, అది రాజ్యాంగపరమైన

వివరాలు 2లో..

# భారత గగనతలానికి 'సుదర్శన చక్రం'... ఇక శత్రువుల ఆటలు సాగవు!

- ప్రధాని మోదీ ప్రకటించిన 'మిషన్ సుదర్శన్ చక్ర'
- దేశానికి బహుళస్థాయి గగనతల రక్షణ కవచం
- 2035 నాటికి దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు భద్రత
- రక్షణతో పాటు శత్రువుపై ప్రతిదాడి చేయగల సామర్థ్యం
- స్వదేశీ క్షిపణులతో వ్యవస్థను బలోపేతం చేయనున్న డీఆర్‌డీఓ
- ఇటీవల పాక్ విమానాలను కూల్చేసిన S-400 వ్యవస్థ



పెన్ పవర్ డెస్క్:భారత రక్షణ వ్యవస్థలో సరి కొత్త అధ్యాయానికి తెరలే చింది. దేశ గగనతలాన్ని శత్రు దుర్భేద్యంగా మార్చేం దుకు ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మ క 'మిషన్ సుదర్శన చక్ర'ను ప్రధానమంత్రి

వివరాలు 2లో..

# ఉలిక్కిపడిన ధర్మవరం.. ఉగ్రసంస్థలతో లింకులపై నోరు విప్పని నూర్ మహమ్మద్



పెన్ పవర్ డెస్క్: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. నిన్న రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు

వివరాలు 2లో..

# ట్రంప్ హయాంలో రష్యాతో వాణిజ్యం 20 శాతం పెరిగిందన్న పుతిన్

- అమెరికాతో వాణిజ్యం... రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- రష్యా చమురు కొనుగోలుపై భారత్‌కు ట్రంప్ ఊరట
- సుంకాల విధింపుపై వెనక్కి తగ్గే అవకాశం ఉందని సూచన



పెన్ పవర్ డెస్క్:అమెరికా, రష్యా సంబంధాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. అలస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశం సందర్భంగా పుతిన్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# చినబాబు క్యాడర్ కు మంచి కిక్కు ఇస్తున్నట్లుందిగా?

తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించేవారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు.

**చంద్రబాబు సాఫ్ట్ కార్నర్...**

1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదు.

**రెడ్ బుక్ నుంచి పులివెందుల వరకూ...**

ఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది.

**తగిన రీతిలో బదులివ్వడం...**

అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్నప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

# ఏపీలో మరో అల్పపీడనం...

- మొదటి పేజీ తరువాయి

ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉన్న అల్పపీడనానికి ఇది తోడవడంతో, రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది.
విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ అల్పపీడనాల ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదవుతుందని ఆయన అంచనా వేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున, మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం నాటి వాతావరణ పరిస్థితులపై మాట్లాడుతూ, ఉత్తర కోస్తాలోని అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు ఉంటాయని వివరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఉలిక్కిపడిన ధర్మవరం.. ఉగ్రసంస్థలతో లింకులపై నోరు విప్పని నూర్ మహమ్మద్

- మొదటి పేజీ తరువాయి

పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్టు సమాచారం. నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు. మార్కెట్ సమీపంలోని సల్మా బిర్యానీ హోటల్ చుట్టపక్కల కూడా నిందితుడికి సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు సేకరించారు. నిందితుడు నూర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నూర్ మహమ్మద్‌కు న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ధర్మవరం పోలీసులు కడప జైలుకు తరలించారు.నూర్ మహమ్మద్‌ను విచారిస్తుండగానే ధర్మవరం ఎర్రగుంట కాలనీకి చెందిన రియాజ్ అనే ఆటో డ్రైవర్ భారతదేశానికి వ్యతిరేకంగా, పాక్‌కు అనుకూలంగా వాట్సాప్ డీపీ పెట్టుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. రియాజ్‌ను కూడా అదుపులోకి తీసుకొని డీఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నారు. అయితే, నూర్ మహమ్మద్‌కు, రియాజ్‌కు సంబంధాలున్నట్లు పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదనేది సమాచారం.

## కుక్కల ప్రేమికులు పేదలను దత్తత తీసుకుని వీధులను కుక్కలకు వదిలేయాలి

- మొదటి పేజీ తరువాయి

కుటుంబ సభ్యులతో సమానం అయితే, మీ ఇంట్లోని పెంపుడు కుక్కలనే ఎందుకు పెళ్లి చేసుకోకూడదు?" అంటూ వర్మ సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా, "పేదలందరినీ మీ ఇళ్లలోకి తెచ్చుకుని, వీధులను పూర్తిగా కుక్కలకే వదిలేయొచ్చు కదా?" అని ఆయన తనదైన శైలిలో ఎద్దేవా చేశారు. పాలకుల మౌనం కన్నా వీధికుక్కల అరుపులే మేలని, అందుకే పాలకుల స్థానంలో వాటినే కూర్చోబెట్టాలని వ్యాఖ్యానించారు.వర్మ తన వ్యంగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తూ, "మీ పిల్లలను వీధికుక్కల గుంపుతో ఆడుకోవడానికి పంపించి, ప్రకృతితో బంధం పెంచుకోమని చెప్పగలరా?" అని నిలదీశారు. కుక్కలకు కూడా పిల్లలతో సమాన హక్కులు ఉన్నాయని భావిస్తే, వీధికుక్కల కోసం పాఠశాలలు, పిల్లల కోసం కొట్టాలు (కెన్నెల్స్) నిర్మించాలని అన్నారు. అనారోగ్యం వస్తే ఆసుపత్రికి బదులు వెటర్నరీ డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని శునక ప్రియులకు ఆయన సలహా ఇచ్చారు.
"కుక్కలను దేవుళ్ల కంటే ఎక్కువగా పూజిస్తున్నారు కాబట్టి, దేవాలయాల్లోని విగ్రహాలను తొలగించి, వాటి స్థానంలో వీధికుక్కలను పెట్టి మోక్షం కోసం ప్రార్థించండి," అని వర్మ వ్యాఖ్యానించారు.ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఆయన అభిప్రాయాలను కొందరు సమర్థిస్తుండగా, జంతు ప్రేమికులు, శునక ప్రియులు మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నారు.

## భారత గగనతలానికి 'సుదర్శన చక్రం'... ఇక శత్రువుల ఆటలు సాగవు!

- మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోదీ మొన్న (శుక్రవారం) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కింద దేశవ్యాప్తంగా బహుళ-స్థాయి గగనతల, క్షిపణి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2035 నాటికి దేశంలోని ప్రతి పౌరుడికి, కీలకమైన మౌలిక సదుపాయాలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే ఈ బృహత్తర కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. పాకిస్థాన్‌తో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న మూడు నెలల తర్వాత ఈ కీలక ప్రకటన రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.
ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ప్రతి పౌరుడికీ రక్షణ లభించాలి. శత్రువు ఏ సాంకేతికతతో దాడి చేసినా, దాన్ని అధిగమించే టెక్నాలజీ మన దగ్గర ఉండాలి" అని స్పష్టం చేశారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు ఉపయోగించిన సుదర్శన చక్రంలా, ఈ వ్యవస్థ కూడా శత్రు లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని ఆయన అన్నారు.

**అసలేంటి 'సుదర్శన చక్రం'?**

'మిషన్ సుదర్శన చక్రం' అనేది కేవలం ఒక ఆయుధం కాదు. ఇదొక సమీకృత, అత్యాధునిక రక్షణ కవచం. ఇందులో భాగంగా అంతరిక్ష ఆధారిత వ్యవస్థలు, శక్తిమంతమైన రాడార్లు, అత్యాధునిక సెన్సార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు, భూమి, సముద్రం నుంచి ప్రయోగించగల ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా నిర్మిస్తారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, మతపరమైన కేంద్రాలు, ఇతర కీలక పౌర, సైనిక స్థావరాలను శత్రువుల క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాల దాడుల నుంచి కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ వ్యవస్థ ద్వారా ముప్పును ముందుగానే పసిగట్టి, గగనతలంలోనే దానిని నిర్వీర్యం చేస్తారు.

**రక్షణతో పాటు ప్రతిదాడి సామర్థ్యం**

ఈ మిషన్ కేవలం రక్షణకే పరిమితం కాదు, శత్రువుపై బహుళ రెట్ల శక్తితో ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. ఇందులో భాగంగా భారత అమ్ములపొదిలోకి కొత్త తరం క్షిపణులను చేర్చనున్నారు. 500 కిలోమీటర్ల పరిధి కలిగిన 'ప్రళయ్' క్వాసీ-బాలిస్టిక్ క్షిపణి, 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సబ్‌సోనిక్ లాంగ్-రేంజ్ క్రూయిజ్ క్షిపణి వంటివి ఈ వ్యవస్థలో భాగం కానున్నాయి. అంతేకాకుండా, ఇప్పటికే భారత త్రివిధ దళాలకు వెన్నెముకగా ఉన్న బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి పరిధిని 450 కిలోమీటర్ల నుంచి 800 కిలోమీటర్లకు పెంచే ప్రక్రియ కూడా కొనసాగుతోంది.

**ఇప్పటికే నిరూపితమైన పటిష్ఠ వ్యవస్థ**

భారత్ ఇప్పటికే తన గగనతల రక్షణ సామర్థ్యాన్ని పలుమార్లు నిరూపించుకుంది. ఇటీవల భారత వాయుసేన చీఫ్ ఎ.పి. సింగ్ వెల్లడించిన దాని ప్రకారం, రష్యా నుంచి కొనుగోలు చేసిన %ూ%-400 గగనతల రక్షణ వ్యవస్థ... పాకిస్థాన్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను, ఒక భారీ నిఘా విమానాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల దూరంలోనే గుర్తించి కూల్చివేసింది. అలాగే, మే 7-10 తేదీల్లో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ డ్రోన్లు, చైనా క్షిపణుల దాడులను భారత రక్షణ వ్యవస్థలు విజయవంతంగా తిప్పికొట్టాయి. ఈ అనుభవాల పునాదిపై 'సుదర్శన చక్రం'ను మరింత పటిష్ఠంగా నిర్మించనున్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

ఈ మిషన్‌లో భాగంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పలు కీలక ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. 'ప్రాజెక్ట్ కుశ' పేరుతో స్వదేశీ లాంగ్-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిస్సైల్ ( వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ఇది 150 కి.మీ., 250 కి.మీ., 350 కి.మీ. దూరంలోని శత్రు లక్ష్యాలను అడ్డుకో గలదు. దీని మొదటి దశ 2028-29 నాటికి అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.
దీనితో పాటు, 2,000 కిలోమీటర్ల దూరంలోని బాలిస్టిక్ క్షిపణులను వాతావరణం లోపల, వెలుపల ధ్వంసం చేయగల రెండంచెల బాలిస్టిక్ క్షిపణి రక్షణ
వ్యవస్థ మొదటి దశకు త్వరలో ఆమోదం లభించనుంది. గత ఏడాది 5,000 కిలోమీటర్ల పరిధి గల అణు క్షిపణులను సైతం ఎదుర్కోగల రెండో దశ బీఎండీ పరీక్ష విజయవంతమైంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే, భారత గగనతలం అక్షరాలా అభేద్యంగా మారుతుంది.

## బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదు

- మొదటి పేజీ తరువాయి

గందరగోళానికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని వెల్లడించింది. అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్లు నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వవచ్చా? అనే అంశంపై సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులకు కేంద్రం ఈ మేరకు బదులిచ్చింది.బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి గడువు విధించడం ద్వారా రాష్ట్రపతి, గవర్నర్ల వంటి అత్యున్నత పదవుల గౌరవాన్ని తగ్గించినట్లు అవుతుందని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రెండు పదవులు ప్రజాస్వామ్య పాలనలో ఉన్నత పదవులని పేర్కొంది. వారి అధికారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవడం సరైన విధానం కాదని తెలిపింది.ద
ఒకవేళ వారి విధి నిర్వహణలో ఏవైనా లోపాలు తలెత్తితే, వాటిని న్యాయవ్యవస్థ జోక్యంతో కాకుండా రాజ్యాంగబద్ధమైన యంత్రాంగాల ద్వారానే సరిదిద్దాలని కేంద్రం సుప్రీంకోర్టుకు విన్నవించింది. ఈ రకమైన జోక్యం వల్ల కొన్ని అనవసర సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తన అఫిడవిట్‌లో పేర్కొంది.

## ట్రంప్ హయాంలో రష్యాతో వాణిజ్యం 20 శాతం పెరిగిందన్న పుతిన్

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ, ట్రంప్ పరిపాలనలో అమెరికా, రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 20 శాతం పెరిగిందని ఆయన తెలిపారు."ఇది కేవలం సాంకేతికపరమైన సంఖ్యే అయినప్పటికీ, వాస్తవానికి వాణిజ్యం వృద్ధి చెందింది. సహకారానికి మాకు చాలా ఆసక్తికరమైన రంగాలు ఉన్నాయి" అని పుతిన్ అన్నారు. ఇంధనం, డిజిటల్ టెక్నాలజీ, అంతరిక్షం వంటి రంగాల్లో కలిసి పనిచేసేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.

**ట్రంప్ వైఖరిలో మార్పు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై కఠినమైన సుంకాలు విధిస్తామని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ తర్వాత తన వైఖరిలో మార్పు వచ్చినట్లు సంకేతాలిచ్చారు. భారత్‌పై 'సెకండరీ టారిఫ్'లు విధించాల్సిన అవసరం బహుశా రాకపోవచ్చని ఆయన సూచనప్రాయంగా తెలిపారు."భారత్ వంటి ఒక పెద్ద ఆయిల్ క్లయింట్‌ను రష్యా కోల్పోయింది. నేను సెకండరీ టారిఫ్ విధిస్తే, అది వారికి చాలా నష్టాన్ని కలిగిస్తుంది. అవసరమైతేనే ఆ పని చేస్తాను. బహుశా చేయాల్సిన అవసరం రాకపోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ముందుగా ప్రకటించిన ప్రకారం, రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది.పుతిన్ తో ట్రంప్ సమావేశం విజయవంతం కాకపోతే భారత్‌పై సుంకాలు మరింత పెరిగే అవకాశం ఉందని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కొద్ది రోజుల క్రితం హెచ్చరించారు. అయితే, రష్యాతో ఆర్థిక సహకారం వల్ల తమకే ప్రయోజనం ఉంటుందని అమెరికా భావిస్తున్నట్లు రష్యా వార్తా సంస్థ 'టాస్' పేర్కొంది.

## సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్

- మొదటి పేజీ తరువాయి

బిడ్డలకు పథకంలో కోత పెట్టారు. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి! 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం హాస్యాస్పదం.
చంద్రబాబు గారు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసం. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం... అమలు మాత్రం అరచేతిలో వైకుంఠం" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

## 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

- మొదటి పేజీ తరువాయి

సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని తన పోస్టులో పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదని, అది వారి స్వేచ్ఛకు, గౌరవానికి, ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. "ఈ ఉచిత బస్సు టికెట్ మహిళల సాధికారతకు ప్రతీక. ఇది కేవలం ప్రయాణం కాదు, సమాన అవకాశాల దిశగా వేస్తున్న ఒక ముందడుగు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా సాధికారతకు మా ప్రభుత్వం పట్టం కట్టింది" అని లోకేశ్ తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని ఒక వేడుకలా జరుపుకోవాలని ఆయన రాష్ట్రంలోని మహిళలకు పిలుపునిచ్చారు. ప్రయాణ సమయంలో తమ ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి, మహిళా సాధికారత అంటే ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన కోరారు.

## బీహార్ లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టిన రాహుల్ గాంధీ

- మొదటి పేజీ తరువాయి

బాట పట్టారు. ఎన్నికల సంఘం (ఈసీ) తీరుకు నిరసనగా ఆయన శనివారం 'ఓట్ అధికార్ యాత్ర'ను ప్రారంభించారు. ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా 16 రోజుల పాటు సాగనుంది.ఆదివారం నుంచి లాంఛనంగా ప్రారంభం కానున్న ఈ యాత్ర 23 జిల్లాల మీదుగా కొనసాగనుంది. ససారామ్‌లో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ నిరసన కార్యక్రమానికి మహాగర్‌బంధన్ మిత్రపక్షాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. కాంగ్రెస్‌తో కలిసి తాము కూడా ప్రజలను సమీకరిస్తామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈసీ, బీజేపీతో కుమ్మక్కై ఓట్లను తొలగిస్తోందని ఆగస్టు 7న రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ఆధారంగా కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ డేటాను ఆయన ప్రస్తావించారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. అఫిడవిట్ రూపంలో ఫిర్యాదు చేయాలని కోరగా, తాను రాజ్యాంగంపై ప్రమాణం చేసినందున ఆ అవసరం లేదని రాహుల్ బదులిచ్చారు."ప్రతి వ్యక్తికి ఒక ఓటు అనేది ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు. దానిని కాపాడేందుకే ఈ పోరాటం. రాజ్యాంగ పరిరక్షణ కోసం బీహార్‌లో మాతో కలవండి" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పిలుపునిచ్చారు. మరోవైపు, తేజస్వీ యాదవ్ ఈ యాత్ర కోసం ఒక ప్రచార గీతాన్ని విడుదల చేశారు. "ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుంచి పోకూడదు. ప్రజల్లో చైతన్యం తేవడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయాన్ని కూడా విపక్షాలు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాయి.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు - ఎస్ రాజేశ్వరి

- ఉత్తమ అవార్డుతో విధుల పట్ల మరింత బాధ్యత పెరిగింది.
- ఐసీడీఎస్ గ్రేడ్ 1 సూపర్వైజర్ ఎస్ రాజేశ్వరి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 16.** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ముంచంగిపుట్టు మండల ఐసిడిఎస్ గ్రేడ్1 సూపర్వైజర్ సమరెడ్డి రాజేశ్వరి ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అంగన్వాడి సూపర్వైజర్ ను అల్లూరి జిల్లా కేంద్రంలో గల తలారిసింగ్ క్రీడా మైదానంలో శుక్రవారం పురస్కారాన్ని ప్రధానం చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవటం ఆనందంగా ఉందని, విధుల పట్ల మరింత బాధ్యత పెంచిందని రాజేశ్వరి తెలిపారు. ఉత్తమ సేవా అవార్డు గ్రహీత రాజేశ్వరికు తోటి ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, కుటుంబీకుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

# దేశంలోనే అత్యుత్తమ సిటీగా రూపాంతరం



### వనరులు పుష్కలంగా నెంబర్ వన్ గా విశాఖ
### సమస్యలు పరిష్కారానికి గంటాకు లోకేష్ హామీ

**భీమిలి, పెన్ పవర్,ఆగస్టు 16 :** వేగంగా అభివృద్ధి చెందడానికి విశేష అవకాశాలున్న భీమిలి నియోజకవర్గానికి భవిష్యత్ లో మరిన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రానున్నాయని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ సిటీగా రూపాంతరం చెందే వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఐటీ సహా విద్యా, టూరిజం రంగాల్లో వివిధ ప్రతిపాదనలపై చర్చించడానికి లోకేష్ ను ఉండవల్లిలో శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిశారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, సత్వ, సిఫీ వంటి అగ్రశ్రేణి ఐటీ కంపెనీలను తన నియోజకవర్గం పరిధిలోని ఐటీ సెజ్ కు తీసుకువచ్చి నందుకు లోకేష్ కు గంటా అభినందనలు తెలియజేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో డిగ్రీ కాలేజీ.. పద్మనాభం మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. విశాఖలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించడం కోసం 2015 లో శంకుస్థాపన చేసిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు తిమ్మాపురంలో 5 ఎకరాల స్థలం ఇచ్చినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల స్థలం అందజేయలేదని లోకేష్ దృష్టికి తీసుకువె ళ్లగా, వాటిని సరి చేస్తూ జీఓ విడుదలకు కృషి చేస్తానన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా ఎండాడ వద్ద కాపు భవన్ కోసం ఇచ్చిన ఎకరం స్థలాన్ని వైసీపీ ప్రభుత్వం అర ఎకరానికి కుదించిన అంశాన్ని చెప్పారు. పద్మనాభం, ఆనందపురం, భీమిలి రూరల్ మండలాల్లో 7 గ్రామాల్లో 3 వేల ఎకరాల ఇనాం భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులు పడుతున్న కష్టాలను తెలియజేశారు. నగరంలోని ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ మాదిరిగా భోగాపురం- భీమిలి మధ్యలో అత్యాధునిక మౌలిక సౌకర్యా లతో ఒక శాటిలైట్ టౌన్ షిప్ ప్రతిపాదించాల్సిన అవసరాన్ని లోకేష్ కు నివేదించారు. 2014 -19 లో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన చిల్ల పేట చెరువు సుందరీకరణకు.. తగరపువలస ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూర య్యేట్టు చూడాలని కోరారు. మధురవాడ జోన్ పరిధిలోకి వచ్చే 4 వార్డుల్లో ఉన్న లక్షన్నర జనాభా అవసరాల కోసం 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయాలన్నారు . ఆనందపురం మండలంలో 100 ఎకరాల్లో మహిళలకు ప్రత్యేక ఎస్.ఈ. జెడ్. ప్రతిపాదన కార్యరూపం దాల్చేలా చూడా లని.. అధునాతన సౌకర్యాలతో మార్కెట్ నిర్మించి, ఆనందపురం పూల మార్కెట్ ను తరలించాలని చెప్పారు. పద్మనాభం మండలం లో 13 కిలో మీటర్ల అయినాడ- రేవిడి మెయిన్ రోడ్డును తక్షణమే చేపట్టాలన్నారు. గంటా ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పట్ల లోకేష్ సానుకూలంగా స్పందిం చారు. యువగళం అనుభవాలతో వాయిస్ ఆఫ్ పీపుల్ పేరుతో రాసిన పుస్తకాన్ని లోకేష్ అందజేశారు.

## జగద్గురు శ్రీ కృష్ణుడు ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలన్న

### నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస దంపతులు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 16:** కృష్ణాష్టమి సందర్భంగా హరే కృష్ణ మూవ్మెంట్ గదిరాజు పాలస్ లో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ శ్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు ఉయ్యాల సేవలో పాల్గొన్నారు.నార్త్ ఇండియన్ యాదవ్ నావెల్ అసోసియేషన్ నిర్వహించిన పూజ కార్యక్రమం మరియు మల్కాపురం యాదవ సంఘం వారు నిర్వహించిన పూజ కార్యక్రమంలో, రైల్వే యాదవ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు, పాత ఆరిలోవ గ్రామంలో జన్మాష్టమి వేడుకల్లో ప్రత్యేకపూజలునిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగవన్ శ్రీ కృష్ణుడు అశీసులు విశాఖ నగర ప్రజల పైన ఉండాలని, ప్రతి ఒక్కరికి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు



# వృత్తిలో ధ్యాస లో పడి వైద్య పరీక్షలు చేయించు కోకపోవడం





### ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించక ఇబ్బంది పడుతున్నారన్నారు
### పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలి
### విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ్ రావు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, ఆగస్టు 16 :** పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా విజయనగరం రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న విజయనగరం రూరల్ మరియు గంట్యాడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని సూచించారు. విజయనగరం రూరల్ సి ఐ బి.లక్ష్మణరావు గారు మ్యాక్సి విజన్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి యాజమాన్యం తో సంప్రదించి రూరల్ మరియు గంట్యాడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు ఆగష్టు 16న తెలిపారు. సిబ్బంది వృత్తిలో పడి వైద్య పరీక్షలు చేయించుకోక పోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించక ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున, పోలీసు సిబ్బంది అందరు తరుచూ వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. విజయనగరం రూరల్ మరియు గంట్యాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న సుమారు 40 మంది పోలీసు సిబ్బందికి మ్యాక్సి విజన్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి యాజమాన్యం వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ్ రావు తెలిపారు.

# విజ్ఞాన భారతి పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





### చిన్ని కృష్ణయ్య వేషధారణతో అలరించిన చిన్నారులు

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 16 :** చింతపల్లి మండల కేంద్రంలోని అంతర్ల గ్రామంలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్, కరస్పాండెంట్ జి మోహన రావుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్నిపురస్కరించుకుని తల్లిదండ్రులుతమచిన్నారులు చిన్నికృష్ణులు,రాధమ్మలుగా అలంకరించి పాఠశాలకు తీసుకొచ్చారు. ఆహ్లాదకరమైన ఆభరణాలు, తిలకాలతో అలంకరించిన పిల్లలు అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల రూపాలు చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మురిసిపోయారు. ముద్దుగొలిపే చూపులతో, చిరునవ్వులు చిందించిన చిన్నారుల వేషధారణ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది. బృందావనాన్ని తలపించేలా పాఠశాల యాజమాన్యం చేసిన ఏర్పాట్లు చూపరులను ఆకట్టుకున్నాయి. గోపికల వేషధారణలో ఉన్న బాలికలు కృష్ణుల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆడుతూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ వేడుకల్లో చిన్నారుల వినూత్న అలంకరణలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. చివరలో చిన్నారి చిలిపి కృష్ణుల ఉట్టి కొట్టే కార్యక్రమం అందరి ముఖాల్లో ఆనందాన్ని, చిరునవ్వును పండించింది. సాంస్కృతి, సంప్రదాయాల మేలవింపుగా పాఠశాల యాజమాన్యం నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చింతపల్లి ఖండ కార్యవాహ కె శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రత్యేక జీవో తర్వాతే మెగా డీఎస్సీ నియామకాలు చేపట్టాలి



### గిరిజన నిరుద్యోగుల సంఘం డిమాండ్

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 16 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 9 ఆదివాసి దినోత్సవం నాడు ఆదివాసి నిరుద్యోగులకు 5(2) ప్రకారం ప్రత్యేక జీవోను తీసుకొస్తామని హామీ ఇచ్చారని, అది తెచ్చిన తరువాతే మెగా డీఎస్సీ నియామకాలు చేపట్టాలని గిరిజన నిరుద్యోగుల జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ అన్నారు. శనివారం మెగా డీఎస్సీ సాధన సమితి నాయకులు ముర్ల విష్ణుమూర్తి, టి.రవి, డి.రాజు లతో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ 2025 గిరిజన నిరుద్యోగులకు శాపంగా మారిందని, గిరిజన ప్రాంతానికి కేటాయించిన 470 ఉపాధ్యాయ పోస్టుల్లో జీవో నెంబర్%-%3 అమలులో లేకపోవడంతో కేవలం 100 ఉద్యోగులకు ఆరుగురికే అవకాశం లభించడం గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయమన్నారు. ఆగస్టు 9న పాడేరు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనులకు 100 శాతం ఉద్యోగావకాశాలు కల్పించే ప్రత్యామ్నాయ జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమని వారు మండిపడ్డారు. దీనివల్ల ఏజెన్సీ ప్రాంత గిరిజన అభ్యర్థులు ఉద్యోగావకాశాలను కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ జీవో విడుదల చేసి, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను గిరిజన ప్రాంతాల్లో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఐటీడీఏలు గిరిజనుల మేలు కోసం కాకుండా ప్రభుత్వాలపై ఆధారపడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు చేస్తూ, గిరిజన నిరుద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని వాపోయారు. గిరిజనుల ఉపాధి హక్కులను కాపాడటం ప్రభుత్వ ధర్మమని, ఆలస్యం చేయకుండా ప్రత్యామ్నాయ జీవో ప్రకటించి నియామక ప్రక్రియను ప్రారంభించాలని గిరిజన నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు: బదిలీపై వెళ్లిన ముగ్గురు పంచాయతీ సెక్రటరీలకు అవార్డులు







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో పంచాయతీ కార్యదర్శులుగా విజయవంతంగా విధులు నిర్వహించిన తరువాత అనకాపల్లి జిల్లాకు బదిలీ అయిన ముగ్గురు సెక్రటరీలు ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డులు అందుకున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందిన 79వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన వేడుకల్లో హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ మరియు డిపిఓలచే వీరికి 'బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు' అందజేయడం గమనార్హం. అవార్డు గ్రహీతలు వనపల బాబుజి, వనెల్బ సూరి పడాల్, పాంగి సుమాంజలి. వనపల బాబుజి గూడెం కొత్త వీధి మండల హెడ్‌క్వార్టర్‌లో పంచాయతీ కార్యదర్శిగా సేవలందించి, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా నాతవరం మండలం లింగంపేట గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు.వనెల్బ సూరి పడాల్ గూడెం కొత్త వీధి మండలంలోని వంచులా పంచాయతీలో విధులు నిర్వహించి, ఇప్పుడు అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చిన్న గొలుగొండపేట పంచాయతీకి బదిలీ అయ్యారు.పాంగి సుమాంజలి మొండిగడ్డ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహించి, ప్రస్తుతం నర్సీపట్నం మండలంలో విధులు నిర్వర్తిస్తున్నారు.వారు జీకే వీధి మండలంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి నిబద్ధతతో సేవలందించారని అధికారులు ప్రశంసించారు. వారి సేవలకు గుర్తింపుగా అందిన ఈ అవార్డులు ప్రశంసనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత బస్సు పథకాన్ని హర్షిస్తున్న జనసేన నాయకుడు వీర వెంకట్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 16:** రాష్ట్రంలో మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ పథకాన్ని హర్షిస్తూ, జనసేన పార్టీ నాయకుడు వీర వెంకట్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చాలా గొప్పది. ఈ పథకం ద్వారా అనేక మంది మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో ఉపశమనం లభిస్తుంది. విద్యార్థినులు, ఉద్యోగినులు, చిన్న వ్యాపారులు లాంటి అనేక వర్గాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇది నిజంగా మహిళల సాధికారతకు దోహదపడే గొప్ప ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అన్నిటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణించే అవకాశం కల్పించడం, వారికి స్వేచ్ఛగా మరియు భద్రతగా సంచరించడానికి మద్దతు ఇవ్వడమేనని వీర వెంకట్ అన్నారు. అలాగే, ఇలాంటి ప్రజాసంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయటానికి ప్రభుత్వాం కృషి చేస్తుందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వీర వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీకృష్ణుడని దర్శించుకున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్





**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 16:**చోడవరం మండలం గంధవరం లో కృష్ణాష్టమి వేడుకలు గనముగా జరిగాయి ఉదయం నుంచి స్వామి వారి గుడి భక్తులతో కిట కిటకిట్లాడింది ఎంతో మంది చిన్న పిల్లలు శ్రీకృష్ణుడు వేశంలో అలరించారు, కోలాటం, తప్పిటగుళ్ళు, తొడపెద్దుసేవల అలరించారు, మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు,ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా నాగ గంగాధర్ గ్రామ పెద్దలు పార్టీ పెద్దలతో కలిపి స్వామివారిని దర్శించుకొని అన్నసమారాధనలో పాల్గున్నారు.

## దేశం కోసం తొలి ప్రాణత్యాగం ఆదివాసీది:ఆదివాసీపార్టీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు16:**భారత దేశ స్వాతంత్ర్యం కోసం తొలుత ప్రాణ త్యాగం చేసింది ఆదివాసీ అయినా బాబా తిల్కా మాంఝీ అని,కానీ చరిత్రలో ఆ విషయం చెప్పడం లేదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు.1600 సంవత్సరంలో వ్యాపారం కోసం భారత దేశంలోకి వచ్చిన బ్రిటీష్ వారు దేశాన్ని హస్తగతం చేసుకొని పరిపాలన కొనసాగిస్తున్న తరుణంలో మొట్టమొదట బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా 1784లో బాబా తిల్కా మాంఝీ పోరాడి బ్రిటీష్ ప్రభుత్వం చేత ఉరి తీయబడ్డాడు,కానీ చరిత్రలో ఈ విషయాన్ని చెప్పడం లేదని,1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటులో మంగళపాండే కన్నా 73 సంవత్సరాల ముందే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన బాబా తిల్కా మాంఝీ1750 ఫిబ్రవరి 11 న ఉమ్మడి బీహార్ రాష్ట్రంలో గల సుల్తాంగంజ్ లో జన్మించారని,1770లో విపరీతమైన కరువు కారణంగా మరియు విలియం పిట్ ది యంగర్ చేత ప్రభావితమైనా కోర్టు ఆఫ్ డైరెక్టర్స్ ఆదేశాలు అనుసారంగా కోర్టు ఆఫ్ డైరెక్టర్ జమీందారుకి పదేళ్ళ సెటిల్మెంట్ 1800 జారీ చేసింది.దాంతో స్థానిక జమీందార్లు మరియు సంతాలు గ్రామస్తుల మధ్య చర్చలు జరిపేందుకు అవకాశం దక్కింది.బాబా తిల్కా మాంఝీ అగస్టాన్ క్లీన్ ల్యాండ్ బ్రిటీష్ కమీషనర్ (లెఫ్ట్ నెంట్) మరియు రాజ్ మహాల్ పై గలేల్ అనే ఆయుధంతో దాడి చేయగా అతను చనిపోయాడని,బ్రిటీష్ వారు బాబా తిల్కా మాంఝీ నిర్వహించే తిలాపూర్ అడివిని చుట్టుముట్టారని,చాలా వారాలపాటు తిల్కా మనుషులు బ్రిటిష్ వారికి దొరకకుండా తిరిగారని,చివరకు 1784లో పట్టుబడగా,బాబా తిల్కా మాంఝీ ని గుర్రపు తోకకు కట్టి బగల్పూర్ కలెక్టర్ నివాసానికి ఈడ్చుకెళ్ళి అక్కడ ఉన్న మర్రి చెట్టుకు అతని మృతదేహాన్ని వేలాడదీసారు. స్వాతంత్ర్యం అనంతరం బాబా తిల్కా మాంఝీనీ ఉరితీసిన ప్రదేశంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి,బగల్పూర్ గ్రామానికి ఆయన పేరు పెట్టడం జరిగిందని,బగల్పూర్ విశ్వ విద్యాలయానికి ఆయన పేరుతో తిల్కా మాంఝీ బగల్పూర్ విశ్వ విద్యాలయం అని పేరు మార్చారని,అలాగే రాజ్యాంగ రచన కమిటీలో సభ్యుడు మరియు 5,6 వ షెడ్యూల్డ్ రూపశిల్పి అయినా జైపాల్ సింగ్ ముండా పేరుని కూడా ఎక్కడ ప్రస్తావించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉచిత బస్సు పథకం అభినందనీయం

### జనసేన పార్టీ నాయకులు పెద్దపూడి మధు

**స్టాఫ్ రిపోర్టర్,గూడెం కొత్తవీధి/ చింతపల్లి,పెన్ పవర్,ఆగస్టు 16:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి స్త్రీలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమని చింతపల్లి కి చెందిన జనసేన పార్టీ నాయకులు పెద్దపూడి మధు అన్నారు.ఈ పథకం ద్వారా బడుగు బలహీన మధ్యతరగతి మహిళా మణులకు ప్రయాణంలో ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



## పెదవలస పంచాయితీలో వైసీపీ గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఏర్పాటు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామ పంచాయితీలో స్థానిక వైస్ సర్పంచ్ లమ్మసింగి సింహ చలం కుమారి అధ్యక్షతన, జీకే వీధి వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో నూతన వైసీపీ పంచాయితీ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ సందర్భంగా పంచాయితీ అధ్యక్షులుగా కంకిపాటి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పంచాయితీ ప్రధాన కార్యదర్శులుగా రాటా కన్నబాబు, గడుతూరి జయరాం, మర్రి చంటి, దేశెట్టి రాంబాబు నియమితులయ్యారు. కార్యదర్శులుగా జర్త బుజ్జి బాబు, గుంట మల్లేష్, గబులంగి బుజ్జి బాబు, మంచాల లోవరాజు ఎంపికయ్యారు.రైతు విభాగం అధ్యక్షులుగా కంకిపాటి బాలరాజు బాధ్యతలు చేపట్టగా, ప్రధాన కార్యదర్శులుగా జుర్రా బాలరాజు, సీందేరి చంటిబాబు నియమించబడ్డారు. కార్యదర్శులుగా గెమ్మెల వాసు, పూజారి బాలరాజు సేవలు అందించనున్నారు. మహిళ విభాగం అధ్యక్షురాలిగా పూజారి మంగ ఎంపిక కాగా, ప్రధాన కార్యదర్శులుగా రాటా సునీత, లోత కృష్ణవేణి, వీరోజీ సీతమ్మ నియమితులయ్యారు.యూత్ విభాగం అధ్యక్షులుగా గడుతూరి శేఖర్ బాధ్యతలు స్వీకరించగా, ప్రధాన కార్యదర్శులుగా కంకిపాటి నవీన్ కుమార్, కంకిపాటి రామారావు, లోత లోవరాజు బాధ్యతలు చేపట్టారు.ఈ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వకారణమని సభలో నాయకులు వ్యాఖ్యానించారు.అనంతరం "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేముడు,ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ వైసీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, నియోజకవర్గ వైసిపి కోశాధికారి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, ఎంపీటీసీ కృష్ణమూర్తి, వైసిపి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, వైసిపి నాయకులు వంతల చంటిబాబు, లంబసింగి రమేష్, మజీద్,లొంజా గణపతి,బాబీ, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 18న పాడేరు ఎమ్మెల్యే కొయ్యూరు రాక

### ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వైసిపి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 16 :** ఈ నెల 18న కొయ్యూరు మండలంలో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు రానున్నట్లు వైసిపి పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోమవారం వైసిపి కార్యకర్తలతో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" అనే కార్యక్రమం పై వైసీపీ కార్యకర్తలతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ నామినేటెడ్ పదవులు కలిగిన వారు,వైసీపీ కార్యకర్తలు శ్రేణులు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అప్పారావు కోరారు.



## శ్రీ కృష్ణాష్టమి కి భారీఅన్నసమారాధన...!



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 16:** మండలంలోని శ్రీ కృష్ణ అష్టమి సందర్భంగా సింగవరం బాలారం కంటారం గ్రామాల్లో కృష్ణాష్టమి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం సింగవరంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. వందలాది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు సింగవరం నుండి కొయ్యూరు వరకు భారీ ఊరేగింపు జరిగింది. అనంతరం యాదవులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ కుటుంబీకులు పాల్గొన్నారు.

## మైనర్ల డ్రైవింగ్ కు ప్రోత్సహిస్తే వారితోపాటు యజమానులకు కేసులు

**చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 16 :** చింతపల్లి మండల కేంద్రంలో వాహనాల ప్రత్యేక తనిఖీలలో భాగంగా వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మైనర్లు వాహనాల డ్రైవింగ్ ను సహించబోమని చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. శనివారంయువతకు ట్రాఫిక్ నియమాలు, డ్రైవింగ్ పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ పత్రాలు, కాలుష్య ధృవీకరణ పత్రం, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని, అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ కి ప్రోత్సహించిన, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై కూడా జరిమానాలతోపాటు కేసులు విధించబడతాయని హెచ్చరించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు ఒకే కుటుంబాన్ని దెబ్బతీసే స్థాయిలో తీవ్ర విషాదాలకు కారణమవుతున్నాయని గుర్తు చేశారు. ప్రాణాలను పణంగా పెట్టే బదులు నియమాలను పాటించి, సురక్షితంగా వాహనాలను నడపాలని ఆయన యువతను కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు చేసి, అవగాహన పత్రికలు పంపిణీ చేశారు. ప్రత్యేక తనిఖీల్లో ఏఎస్ఐలు ధనుంజయ్, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వానికి మహిళలోకం నిరాజనాలు

పారిశ్రామిక ప్రాంతంలో మోడీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం





**గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 16:**మహావిశాఖ నగరపాలక సంస్థ 73వ వార్డు వంటిల్లు కూడలిలో 73వ వార్డు మహిళ కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించనందుకు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వనికి 73వ వార్డు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలు నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ముఖ్య మంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలుకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కూటమి ప్రభుత్వనికి, చంద్రబాబు నాయుడు కి మహిళల పట్ల మహిళ సంక్షేమం పట్ల ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అనీ తెలిపారు రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా నీలాదొక్కుకునేలా మరిన్ని సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందించనుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో వార్డు వైస్ ప్రసిడెంట్ కూరాందాస్ కృష్ణ మహిళ నాయకులు ప్రియదర్శిని, రాణి, జ్యోతి, దేవి ప్రమీల, ఈశ్వరి, సత్యప్రియ, సంతోషి, పూర్ణిమ వెంకట లక్ష్మి, రమాదేవి ,సీనియర్ నాయకులు పంచదార్ల ఉగ్రం, మొల్లి రాధా ప్రకాష్,పచ్చికోరు అప్పారావు, పంచదార్ల పెంటరావు వియ్యపు చందర్ రావు,, పాలడుగు అజయ్ కుమార్,గారా గోపి,బొట్టా సీతారామ్, దున్న లక్ష్మి నారాయణ, లోకేశ్వరారావు, తాడికొండ శ్రీను, %ఎజ% అప్పారావు, పంపన శ్రీను, లక్ష్మి నారాయణ, కొలగాని శ్రీను,కిషోర్, బీరక శంకర్,కాంద్రేగుల రమేష్, పెతకంశెట్టి రమణ, బాబ్జి, సోమి నాయుడు,మద్దూ రమణ, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 16:**జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో కణితి చెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని ముందుగా ఆయన విగ్రహానికి పూల మాల నివాళులు అర్పించి అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో ఆయన సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు, పోతల కృష్ణ, గెద్దాడ రాంబాబు, అంగటి



నూకరాజు, జి. ఈశ్వరరావు, బి. అప్పలరాజు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవానుని నిలువెత్తు విగ్రహ స్థాపన కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆధ్యాత్మిక సేవా బృందా సభ్యులు.




**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 16:** భక్తులు పుర ప్రజలు సహకారంతో గిరి కైలాస క్షేత్రము శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద నేడు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగినది. ముందుగా శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పాటలు,కీర్తనలను ఆలపించడం జరిగినది. చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలో అలరించారు. స్వామివారి పాటలకు నృత్య మాడారు. భక్తులకు భగవద్గీతల పంపిణీ ప్రసాద పంపిణీ చేశారు.

శ్రీకృష్ణ భగవానుని యొక్క దివ్య సందేశాన్ని ప్రజలకు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో రామం పంతులు, ఆలయ ధర్మకర్త కొట్ట గల్లి సింహాచలం నాయుడు రమాదేవి దంపతులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు భాగ్యలక్ష్మి , సిద్దనాతి కొండలరావు,కొమ్మోజి వెంకటరమణ, దేశీది బాబు రావు, బొడ్డు ముకుందరావు,కిముడు ప్రభాకర్ రావు కాత్సాయన, వంతిని బా రాజబాబు గాయత్రి, కొట్ట గుల్లి పోతురాజు, కటారి శ్రీనివాస్ నాయుడు, మడగ ధర్మారావు, శ్రీనాథ్ శ్రీను, సురేష్, జ్యోతి, సత్యవతి, మయూరి, రత్నకుమారి, రత్నా భాయ్, మోదస్వరూప, మహిళా సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.




## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన

**గాజువాక: పెన్ పవర్ , ఆగస్టు 16:**గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి వనమాటి వెంకటరమణ, పద్మావతి దంపతులు వనమాటి సత్యనారాయణ వర్మ, బంగారు నాయుడు, కళ్యాణి, దేవి టీచర్, పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు



ప్రగాఢ నమ్మకం. ఈకార్యక్రమంలో ఆలయ సేవకులు పెంటకోట రాజు,



సత్యవతి, పద్మ, సావిత్రమ్మ, హిమజ, చెన్నమ్మలు, చిట్టెమ్మ, కనకదుర్గ, పైడితల్లి, మంగమ్మ, రమావతి, భవాని, ప్రభావతి, రేవతి, ఉషారాణి, కర్రి భవాని, సంతోష్,ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## ఇంటి వద్దే ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 16:**అల్లూరి జిల్లా పాడేరులో వరుసగా స్కూల్లకు సెలవులు రావడంతో ఇళ్లల్లోనే కృష్ణాష్టమి వేడుకలు తల్లిదండ్రుల మధ్య ఘనంగా నిర్వహించారు పిల్లలకు రాధాకృష్ణ తయారు చేశారు పిల్లలకు రాధాకృష్ణుల గురించి కొన్ని విషయాలను తెలియజేశారు ఈరోజు సెలవు కావడంతో ఎప్పుడూ స్కూల్లో నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఇంట్లో జరగడం మాకు కూడా చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## భావితర పౌరులందరూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 16 :** భావితర పౌరులందరూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం గ్రీన్ పార్క్ హోటల్ జంక్షన్ వద్ద గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలంకరణ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడు తూ జిల్లా ప్రజలందరికీ సర్దార్ గౌతు లచ్చన్న జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తితో ఎన్నో త్యాగాలను, ఉప్పు సత్యా గ్రహం వంటి అనేక పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యం రావడంలో కీలక పాత్ర పోషిం చారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 35 సంవత్సరముల పాటు శాసనస భ్యులుగా పనిచేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం పోరాడిన యోధుడని అన్నారు. అటువంటి మహనీయుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమ న్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా బీసీ స్టడీ సర్కిల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వారికి స్టడీ మెటీరియల్ అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్దార్ గౌతు లచ్చన్న కుటుంబ సభ్యులు యార్లగడ్డ వెంకన్న చౌదరి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, ప్రొఫెసర్ వివేకానందమూర్తి, కేశాని వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ సంఘం ప్రెసిడెంట్ గుత్తుల మధుసూ దన రావు, శ్రీశయన సంఘం సెక్రటరీ ఒమ్మిడి రమణ, ఇతర అధికారులు, బీసీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరకు పార్లమెంట్ సమస్యలు, గిరిజన సహకార సంస్థ సమస్యలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ ఆగస్టు 16:**రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గారు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని శనివారం మర్యాదపూర్వకంగా విజయవాడ ఉండవల్లి నివాసంలో కలిసి నూతన గిరిజన సహకార సంస్థ యొక్క గిఫ్ట్ ప్యాక్ ను అందించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న గిరిజనులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలు, రహదారి, విద్య, ఆరోగ్య రంగాల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై సమగ్రంగా వివరించారు. అలాగే గిరిజన సహకార సంస్థ పనితీరు, సహకార సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, గిరిజన సహకార సంస్థ లో నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన రైతులు మరియు మహిళా సంఘాలకు అవసరమైన మద్దతు అంశాలను నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.



## రాయపురాజుపేట పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్ల ప్రమాణ శ్రీకారంలో ఎమ్మెల్యే

**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 16:**చోడవరం మండలం రాయపురాజు పేట, నర్సాపురం, శేమునాపల్లి మూడు గ్రామాలకు ఉమ్మడి పిఎసిఎస్ కో- ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా బొడ్డేడా వెంకట అప్పారావు, డైరెక్టర్లు గా దాడి. కృష్ణ, తెలుగుచర్ల మహేష్ ఎన్నికయ్యారు వీరి ప్రమాణ శ్రీకారం ఎమ్మెల్యే చేతుల మీదగా జరిగింది బ్యాంకు సిబ్బంది సి ఈ ఓ మళ్ళా సంతోష్ రావు, క్యాష్ ఇయర్ రోహిణి అద్వర్యం సంతకాలు చేసి పేపర్స్ అందచేశారు,అనంతరం వీరిని పిఎసిఎస్ లో గ్రామ పెద్దలు సమక్షంలో సత్కరించటం జరిగింది.దినికి ఎమ్మెల్యే తో పాటు అతిథిగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్, రాయపురాజుపేట సర్పంచ్ రామానాయుడు, ఎంపీటీసీ నాయుడు,కర్రి కృష్ణ,శేమునాపల్లి ఎక్స్ సర్పంచ్ జయప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకుడు దాడి. రమేష్,జనసేన పార్టీ నాయకులు యల్లపు సురేష్, ప్రశాంత్,తదితర నాయకులు పాల్గున్నారు.




## బైక్ ఢీకొని పరారైన యువకులు - వ్యక్తికి తలపై తీవ్ర గాయం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే మీద సురవరం వెళ్తున్న మలుపు వద్ద శుక్రవారం ఓ బైక్ ప్రమాదం చోటుచేసుకుంది. వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీ కొట్టిన గుర్తుతెలియని యువకులు బైక్‌ను నిలపకుండా పరారయ్యారు.ఈ ప్రమాదంలో బూదరాల పంచాయతీ, పిట్టలపాడు గ్రామానికి చెందిన కోర్ర బాలరాజు (వయసు 40) తల డివైడర్‌కి తగిలి తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఘటనను గమనించి వెంటనే బాలరాజును పెదవలస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రమాదం అనంతరం, ఢీ కొట్టి పరారైన వ్యక్తుల వివరాలు తెలియకపోయినా, బాధితులు మాత్రం వారిని గుర్తించేందుకు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.

# ఆర్యవైశ్య యువజన సంఘంలో కృష్ణాష్టమి వేడుకలు



**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 16 :**విశాఖపట్నం వన్టౌన్ ప్రాంతంలోగల ఆర్యవైశ్య యువజన సంఘంలో నిర్వహిస్తున్న శ్రావణమా సం సంబరాల్లో భాగంగా కృష్ణాష్టమి సంద ర్భంగా 16వ తేది శనివారం నాడు 12 సంవత్స రాల లోపు బాల బాలికలచే కృష్ణాష్టమి వేడుక లు ఘనంగా నిర్వహించారు శ్రావణమాసం సందర్భంగా మహిళలచే నిర్వహించబడుతున్న కార్య క్రమాల్లో భాగంగా కృష్ణాష్టమి వేడుకలు ముద్దులొలుకు గోపికలతో అల్లరి కృష్ణయ్య అనే ఉపశీర్షికతో నిర్వ హించారు కార్యక్రమంలో చిన్నారులచే ఉట్టి కొట్టించటం చిన్నికృష్ణుడు, రాధ,గోపికలు వేషధారణ పోటీలు,చిన్నారి కృష్ణుల చిలిపి పనులు వంటి కార్యక్రమాలు ఉత్సాహ భరితంగా నిర్వహించారు సుమారు 30 మంది చిన్నారులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సా హంగా ఆనందంగా సాగింది ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ పర్సన్ శ్రీమతి దుర్గా శాంతి, కో చైర్ పర్సన్ శ్రీమతి లత మరియు మహిళా విభాగ సహాయ కార్యదర్శి శ్రీమతి వంకాయల సృజన, కార్య క్రమ హోస్ట్ శ్రీమతి లీల మాట్లాడుతూ చిన్నారుల్లో దేవునిపట్ల భక్తి భావం, కృష్ణతత్వం మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం ఫరిడవిల్లేలా వారికి అర్థ మయ్యే రీతిలో శ్రీకృష్ణుని ఆటపాటలు గీతాలతో వివ రించినట్లు తెలిపారు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవ హరించిన పుష్ప లత చిన్నారు లను ఉత్సాహ భరితంగా ఉంచేందుకు చిన్నారులకు కృష్ణుని పట్ల అవగాహన కలిగించేందుకు చిన్ని కృష్ణునికి సంబంధించిన విషయాలను వారికి వివరిస్తూ ఉత్తేజ పరిచారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చిన్నారుల్లో కృష్ణ తత్వం,భక్తి భావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని అన్నారు

కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులందరికీ బహు మతులు జ్ఞాపికలు అంద జేశారు కార్యక్రమానికి విచ్చేసిన మహిళల అందరినీ ఉత్తేజ పరచడా నికి కొబ్బరి చిప్పలతో క్రాఫ్ట్ అనే వినూత్న కార్యక్రమం నిర్వహించి మహి ళలలో ఉన్న కళాత్మకతను సృజనాత్మకతను బయటకి తీసే విధంగా కొబ్బరి చిప్ప లను అత్యంత సుందరం గా ఆకర్షణీయంగా అలంక రించడం కార్యక్రమా నికి హైలైట్ గా నిలిచింది ఉత్తమ కళాకృతుల ను చేసిన వారికి బహుమతులు



ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు నేతి శ్రీనివాసరావు,కట్టమూరి సూర్యనారాయణ, కోశాధి కారి దుర్గా నూకేశ్వర రావు, సంఘం మాజీ అధ్యక్షులు దుర్గా సోమేశ్వర రావు మరియు చిన్ని రాధాకృష్ణుల తల్లిదండ్రులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 218 మంది పిల్లలకు నోటు పుస్తకాలు, పలకలు ఉచితంగా పంపిణీ





- **చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు.**
- **విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మారుమూల రంగాబయలు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి.**
- **నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేసిన దాత కొర్ర నీలరావు( రోబో)**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 16.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల అత్యంత మారుమూల రంగాబయలు పంచాయితీలో అన్ని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 218 మంది విద్యార్థిని విద్యార్థులకు వనుగుమ్మ గ్రామానికి చెందిన కొర్ర నీలరావు ( రోబో) ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్లు, పలకలు పంపిణీ చేశారు. రంగబయలు పంచాయితీలో గల అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కొరకు నీలరావు(రోబో) తన సొంత నిధులు వెచ్చించి విలువైన సామాగ్రిని శుక్రవారం వితరణ చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వలజంగి 21 మంది, లాంగ్బపోదొర్ 27 మంది, చంపపుట్36, మల్లీ పోదోర్13, రంగ భయాలు23, మట్టిగూడ26, కోసంపుట్టు41, జోడిగుమ్మ31 మంది విద్యార్థులకు గాను అన్ని పాఠశాలలకు చెందిన 218 మందికీ ఉచితంగానే నోట్ బుక్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. మండలంలో గల వివిధ రహదారి పనులలో నీలరావు(రోబో) సూపర్వైజర్ గా పనిచేస్తుంటారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి నీలరావు(రోబో) మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలంటే చదువే ముఖ్యమని, చదువుకునే వయసులో ఎవరు కూడ బడికి దూరంగా ఉండకూడదు అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ఉన్నత చదువులు చదివి మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. విద్య పట్ల పిల్లలకు ఆసక్తి కలుగునట్లు చిన్న తోడ్పాటు మాత్రమే అందించానని, ఈ విధంగా పిల్లలతో మమేకమవడం



ఆనందంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు నీలరావు (రోబో)ను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి కావలసిన తోడ్పాటు అందించినందుకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రోబోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మార్వాడి కుటుంబానికి అండగా వాసుపల్లి



**వైద్య ఖర్చులకు రూ. 5000 సాయం.**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 16 :**దక్షిణ నియోజకవర్గంలో 38వ వార్డు కు చెందిన మార్వాడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చేయూతనందించారు. మలి సుభద్ర వైద్య ఖర్చులకు రూ. 5000 అందించారులి. దక్షిణ వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. గత కొద్దికాలంగా ఆమె కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించు కుంటున్నారు. అసలే ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మార్వాడి పేద కుటుంబానికి వైద్య ఖర్చులకు సాయం చేయడంతో పాటు ప్రతి నెల ఆసుపత్రికి వెళ్లేందుకు రవాణా ఖర్చులు కూడా ఆర్థిక సహాయం అందిస్తానని వాసుపల్లి హామీ ఇచ్చారు. రోగి భర్త జాలేందర్ బంగారు షాపులో హెల్పర్ గా చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారులి. భార్యకు కిడ్నీ వ్యాధి మందుల ఖర్చులకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వాసుపల్లిని కలిసి వారి సమస్యను విన్నవించు కున్నారు. వారి పేదరికం చూసి చలించిన పేదల పెన్నిధి ఆపద్బాంధవుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆ మార్వాడి పేద కుటుంబాన్ని ఆదుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బి సి సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్,సౌత్ ఎస్. సి. సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, 38 వ వార్డ్ అధ్యక్షు లు గురజాపు రవి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేపల నూకరాజు, అర్జున్ ప్రసాద్, కోసూరి కిరణ్, అనేమోల్, అయ్యప్ప, అమర దేవి, రాము పెదగాడ బాబ్జి, కదిరి మహేష్ కదిరి పెద్ద, చేపల ప్రసాద్ చేపల రాజు, చిన్నికృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులతో కిటా కిటా లాడినా చాపరాయి జలవిహారి

**వర్షాలతో మూత బడడం నిరాశతో రహదారి నుండే వెను దిరిగిన పర్యాటకులు**






**దుంబ్రిగుడ,పెన్ పవర్,ఆగష్టు,16:-** మండల కేంద్రంలో గల ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలవిహారి లో శనివారం పర్యాటకులతో కిటకిట లాడింది.మూడు రోజులు సెలవులు రావటంతో పర్యాటకులతో కిటకిట లాడింది.అయితే గత మూడు రోజులు నుండి వర్షాలు అని ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు మూడు రోజులు మూత బడింది.చాపరాయి జలపాతం వచ్చిన పర్యాటకులు మూత బడడంతో నిరాశతో రహదారి నుండే వెళ్ళిపోయారు.

# విశాఖ తూర్పులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



















# ఇది స్త్రీ శక్తి కాదు స్త్రీ వంచన పథకం !

- దుర్గమ్మ సాక్షిగా హామీ ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ !
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా!
- మోసం చేయడంలో చంద్రబాబుది మాష్టర్స్ డిగ్రీ
- నాడు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అని హామీ ?
- నేడు ఫ్రీ బస్సు పథకానికి అడుగడుగునా షరతులు !
- ఉత్తరాంధ్రా నుంచి తిరుపతి వెళ్లడానికి 13 బస్సులు మారాలా !
- దీనికి నెలకి రూ.300 కోట్లు అవసరం
- కూటమి ప్రభుత్వంపై వరుదు కల్యాణి ఫైర్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 16 :**నాడు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం నేడు ఫ్రీ బస్సు పథకానికి అడుగడుగునా షరతులు విధించడం పై వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురా లు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా మండిపడ్డారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... దుర్గమ్మ సాక్షిగా హామీ ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని స్త్రీ వంచనగా మార్చివేశారని మండిపడ్డారు. కేవలం 5 రకాల బస్సులకే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేయడాన్ని ఆక్షేపించారు ఆమె ఇంకా ఏమన్నారంటే.

పచ్చి అద్దాలతో మోసం చేసిన కూటమి ప్రభుత్వం :మహిళా సాధికారత కోసం ఉచిత బస్సు ప్రయాణంపెద్ద, పెద్ద హెడ్డింగులతో అని పత్రికల్లోనూ, ప్రసార మాధ్యమాల్లో కూటమి ప్రభుత్వం ఊదరగొట్టింది. ప్రభుత్వం చేసిన హడావుడి చూసి రాష్ట్రంలో ఉన్న రెండున్నర కోట్ల మంది మహిళలు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చని ఎంతో ఆశగా ఎదురు చూశారు. మహిళల ఆశల్ని కూటమి ప్రభుత్వం బస్సు టైర్ల కింద తొక్కిపడేసింది.

మహిళలు పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నాడు కూటమి ప్రభుత్వం మహిళ లను దారుణంగా మోసం చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలోనూ, ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ మహిళలకు రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం కూటమి పార్టీలు ఊదరగొట్టాయి. తీరా ఇప్పుడు అమల్లోకి వచ్చేసరికి ఉచిత బస్సు కొన్ని ప్రాంతాలకే పరిమితం అంటూ షరతులు విధించి మహిళలను దారుణంగా మోసం చేశాయి. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ లోకేష్ ఇంత దారుణంగా మోసం చేయడం సమంజసమా? గతంలో రాష్ట్రంలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇదే దుర్గమ్మ పాదాల చెంత హామీ ఇచ్చారా? లేదా? ఇంత పచ్చి అబద్దాలు చెప్పి.. మహిళలు మోసం చేయడం అత్యంత దుర్మార్గం.

స్త్రీ శక్తి. కండిషన్స్ అప్లైఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా కిరీటాలు పెట్టుకున్న కూటమి నేతలంతా మీ మేనిఫెస్టో చూడండి. ఆ రోజు మీరు చెప్పిందేమిటి? ఇవాళ చేసిందేమిటి? రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పారు. ఇప్పుడేమో 16 రకాల బస్సులంటే కేవలం 5 రకాల బస్సుల్లోనే ఉచిత ప్రయాణం, మిగిలిన బస్సుల్లో లేదు అని చెబుతున్నారు. అది కూడా రకరకాల మాటలు మాట్లాడుతున్నారు. ఒకసారి 6,700 బస్సుల్లో ఉచిత ప్రయాణం అని చెబుతున్నారు. మరోసారి 8,300 బస్సులలో ఉచిత ప్రయాణం అని పదే, పదే మాట మారుస్తున్నారు. జిల్లాల పరిధిలో తిరిగే బస్సుల్లోనే ఉచిత ప్రయాణం ఇచ్చారు. ఇది మహిళలను దారుణంగా మోసం చేయడమే కదా? సూపర్ హిట్ కాదు. అట్టర్ ఫ్లాప్:ఇన్ని ఆంక్షలతో ఇచ్చిన ఈ పథకానికి మరలా స్త్రీశక్తి అని గొప్ప పేరు పెట్టి మోసం చేస్తున్నారు. మీరు ఇచ్చింది స్త్రీ శక్తి కాదు, స్త్రీ వంచన అని రాష్ట్రంలో మహిళలందరికీ అర్థం అయింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉచిత బోగస్ ప్రయాణంగా మార్చేశారు. మీరు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు. అది సూపర్ హిట్ కాదు సూపర్ ఛీట్ అన్న విషయం ప్రజలందరూ తెలుసుకున్నారు. అదో సూపర్ డూపర్ ఫ్లాప్ కార్యక్రమం.ఒక్క మహిళకు కూడా 3 సిలిండర్లు ఇవ్వకపోవడం సూపర్ హిట్టా? 30 లక్షల మంది పిల్లలకు అమ్మఒడి ఎగనామం పెట్టడం సూపర్ హిట్టా? తొలి ఏడాది తల్లికి వందనం ఎగనామం పెట్టారు. జగన్మోహన్ రెడ్డి గారు అమ్మఒడి పేరుతో తొలి ఏడాది నుంచే అమలు చేస్తే.. వీళ్లు తొలి ఏడాదే ఈ పథకాన్ని ఎగరగొట్టింది కాక.. రెండో ఏడాది ఈ పథకంలో 30 లక్షల మందికి ఎగ్గొట్టారు, దాన్ని సూపర్ హిట్ అంటారా? అలాగే రెండు కోట్ల మంది మహిళలకు ఆడబిడ్డ నిధి ఎగ్గొట్టారు. ఆడబిడ్డ నిధి పథకానికి రూ.33 వేల కోట్లు కేటాంచాల్సి ఉండగా.. ఇంతవరకు కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపో వడం సూపర్ హిట్టా? కోటిమందికి నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడాన్ని సూపర్ హిట్ అంటా రా? ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వకపోవడం సూపర్ హిట్టా?ఇక రైతు భరోసా విషయానికొస్తే అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది దానికి ఎగనామం పెట్టారు. రెండో ఏడాది కూడా 7 లక్షల మంది రైతులకు ఎగనామం పెడుతూ... మిగిలిన వాళ్లకు కూడా కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చారు. మొత్తంగా ఈ రాష్ట్రంలో ఉన్న 53 లక్షల మంది రైతులకు రూ.35 వేలు చొప్పున ఎగనామం పెట్టడం సూపర్ హిట్టా? ఇంత దారుణంగా రాష్ట్ర ప్రజలను మోసం, దగా చేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ఏ మొహం పెట్టుకుని ప్రకటిస్తున్నారు చంద్రబాబుగారూ?ఆ రోజు ఓట్ల కోసం అనేక మాటలు చెప్పి ఇప్పుడు వాటిని నీటిమూటలు చేసారు. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ అని అర్థం అయితే... చంద్రబాబు చర్యలతో ప్రజలు సీఎం చీటింగ్ మాష్టర్ అని అనుకునేటట్టు చేశారు. మోసం చేయడంలో మాష్టర్స్ డిగ్రీ పొందిన విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు. మహిళలను ఈ స్దాయిలో మోసం చేయడం గతంలో ఎప్పుడూ కనీ వినీ ఎరగం. కూటమి ప్రభుత్వం కాదు కోతల ప్రభుత్వమిది: కూటమి పాలన చూసి ప్రజలందరూ ఇది కూటమి ప్రభుత్వం కాదు కోతల ప్రభుత్వం అని, వీరు చేస్తున్నది సుపరిపాలన కాదని శుద్ద దండగ పాలన అని, ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వమని ప్రజలు అర్థం చేసుకున్నారు. తాను సేఫ్ డ్రైవర్ని అన్న చంద్రబాబు... మీరు బస్సు ఎక్కి ఎవరైనా టిక్కెట్ అడిగితే ఆరోజు తన పేరుచెప్పమన్నారు. కానీ ఇవాళ కండక్టర్లు కేవలం 5 రకాల బస్సుల్లో తప్ప మిగిలిన అన్ని రకాల బస్సులలో మహిళల నుంచి ముక్కుపిండి టిక్కెట్ వసూలు చేస్తున్నారు. ఇది మోసం కాదా? ఎన్నికల్లో అనేక హామీలిచ్చారు. ఇంటింటికి వెళ్లి బాండ్లు కూడా పంపిణీ చేయడంతో పాటు బహిరంగ సభల్లో మీరిచ్చిన హామీలను ప్రజలు మర్చిపోలేదు చంద్రబాబూ? మీ మేనిఫెస్టెలో మీతో పాటు పవన్ కల్యాణ్ ఫోటో కూడా ముద్రించారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే రాశారు. ఇవాళ కేవలం 5 బస్సులకే దాన్ని పరిమితం చేస్తూ మహిళలను నిట్టనిలువుగా మోసం చేస్తున్నారు. కేవలం పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సులతో మాత్రమే ఉచిత బస్సు పథకం అమలవుతుంది.మిగిలిన వాటిలో నాన్ స్టాప్, డీలక్స్, అల్ట్రా డీలక్స్, ఇంద్ర, వెన్నల, గరుడ, అమరావతి ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం లేదు. ఇవాళ రాష్ట్రంలో 11,256 ఆర్టీసీ బస్సులంటే వాటన్నింటికీ అమలు చేస్తామని.. కొద్ది వాటికే పరిమితం చేయడం ఎంత వరకు సమంజసం రాష్ట్రంలో మహిళలందరూ ప్రశ్నిస్తున్నారు?

కూటమి ప్రభుత్వంలో చాలా మంది మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారు. మహిళా మంత్రులు కూడా ఉన్నారు . మీరు, మేమూ కలిసి మీరు చెప్పిన ఉచిత బస్సు ఎక్కి తిరుపతికి వెళ్దాం. ఆ బస్సు తీసుకువెళ్తుందో లేదో చూద్దాం? ఉచిత బస్సు కోసం వేసిన సబ్ కమిటీలో హెూంమంత్రి అనిత, పక్క జిల్లాకు చెదిన మంత్రి గుమ్మడి సంధ్యారాణిలు కూడా సభ్యులుగా ఉన్నారు. మీలో ఎవరు వచ్చినా ఆ బస్సు తిరుపతి నేరుగా తీసుకెళ్తుందో లేదో చెప్పాలి. అంటే తిరుపతి వెళ్లాలంటే 13,14 బస్సులు మారితే తప్ప తిరుపతి చేరుకోలేదని పరిస్థితి. అంటే ఈ ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం మహిళలు లగేజీ పట్టుకుని అంత దూరం అన్ని బస్సులు మారి తిరుపతి వెళ్లాల్సిన పరిస్థితి కల్పించారు. ఈ రాష్ట్రంలో 1560 ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో .... 950 నాన్ స్టాప్ సర్వీసులుంటే వాటికి ఉచిత బస్సు సౌకర్యం లేదని చెప్పారు. అలాంటప్పుడు కొద్ది బస్సులతో ఎక్కడకని ప్రయాణం చేస్తారు ? ఇది మోసం కాదా?నేను సేఫ్ డ్రైవర్ని అని పదే, పదే చెప్పుకునే చంద్రబాబు . ఆ రోజు ఉచిత ప్రయాణానికి ఒక్క షరతు పెట్టకుండా ఇవాళ ఎందుకు ఇన్ని షరతులు విధించారు. మీ షరతులతో మహిళలు కనీసం శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం నాన్ స్టాప్ బస్సులో వెళ్లడానికి కూడా లేదు. విజయనగరం నుంచి విశాఖ, వైజాగ్ నుంచి నర్సీపట్నం కూడా నాన్ స్టాప్ లో వెళ్లడానికి లేదు. ఎవరిని మభ్యపెట్టడానికి ఈ షరతులు ?ఆ రోజు పవన్ కళ్యాణ్ జనసేన ఎన్నికల ప్రచారం యాడ్ లో ఓ మహిళ మాట్లాడుతూ..ఒక మహిళ తిరుపతి, కాణిపా కం, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం , శ్రీకాళహ స్తి మొక్కులున్నీ ఉండిపోయాయి. ఇవి తీరాలం టే కూటమి ప్రభుత్వానికి ఓటేస్తే.కూటమి గెలవగానే మొక్కులు తీర్చుకోవచ్చని తన భర్తకు చెబుతుంది. ఇవాళ పవన్ కళ్యాణ్ ని నేరుగా ప్రశ్నిస్తున్నాం. ఏ బస్సు ఎక్కితే నేరుగా ఈ మొక్కలన్నీ తీరుతాయే సమాధానం చెప్పాలి ? ఇవాళ తిరుపతి నో ఫ్రీ బస్ ? శ్రీకాళహస్తికి నో ఫ్రీ బస్ ? శ్రీశైలంకి నో ఫ్రీ బస్?, విజయవాడకి నో ఫ్రీ బస్?, అన్నవరానికి నో ఫ్రీ బస్ ? అలాంటప్పుడు ఈ తరహా యాడ్ లతో ఎందుకు మహిళలను మోసం చేశారు? ఆ రోజు ఉచిత బస్సులతో టిక్కెట్ అడిగితే మహిళలను మొహం చూపించమని చెప్పిన చంద్రబాబు ఇవాళ మొహం చాటేశారు. రెండున్నర కోట్ల మంది మహిళలను మీరు ఉచిత బస్సు పేరుతో మోసం చేసారు. గతంలోచంద్రబాబు ఫ్రీ బస్ అంటే రైట్ అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇవాళ మహిళలకి ఏ బస్సు ఎక్కితే ఉచితమో అర్ధం కావడం లేదు. అన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణమివ్వాలి:అన్ని బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేయాలంటే నెలకు రూ.300 కోట్లు ఖర్చు కాగా.. ఏడాదికి సుమారుగా రూ.3వేల కోట్లు అవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ స్పెషల్ ఫ్లైట్ లలో తిరిగిన ఖర్చు కంటే ఇది తక్కువే. మీరు తిరిగే స్పెషల్ ఫ్లైట్లకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. పేద మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి మాత్రం అన్నీ షరతులే. చివరగా ఉచిత బస్సు పథకం ద్వారా చంద్రబాబు ఏపీఎస్ ఆర్టీసీ నిర్వచనాన్నే మార్చివేసారు. ఏ అంటే ఆడపడుతులను పి ఇంటే పైసా ఖర్చు లేకుండా ఎస్ అంటే సంతోషంగా ఆర్ అంతే రాష్ట్రమంతా టి అంతే తిరిగే సౌకర్యం కల్పిస్తానని చెప్పి... సి అంటే చీట్ చేసిన చంద్రబాబు అని అర్థం మార్చివేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఏసీ బస్సులు, నాన్ స్టాప్ బస్సులలో కూడా ఉచిత ప్రయాణాన్ని కల్పించాలి.లేని పక్షంలో మహిళలతో పాటు పోరాటం చేస్తాం.లోకేష్ మహిళా గౌరవం గురించి మాట్లాడ్డం సిగ్గుచేటు:

మంత్రి లోకేష్ మాటలు విని ప్రజలు నవ్వుకుం టున్నారు. మహిళల అంటే గౌరవం లేదని మాట్లాడుతున్నారు. చెల్లి రాఖీ కట్టలేదని విమర్శిస్తున్నారు. మీరు చెప్పినవన్నీ మీ తండ్రి చంద్రబాబుకే వర్తిస్తాయన్న విషయం గుర్తుపెట్టుకొండి. మీ మేనత్తలు ఏనాడైనా మీ తండ్రికి రాఖీ కట్టారా ? జగన్మోహన్ రెడ్డి చెల్లెలు చాలాసార్లు ఆయనకి రాఖీ కట్టారు. ఇటీవల రూ.200 కోట్ల ఖర్చు పెట్టి అమరావతిలో కడుతున్న ఇంటికి మీరు ఇటీవలే భూమి పూజ చేశారు. మరి ఆ ఇంటి గహప్రవేశానికి మీ మేనత్తను పిలవలేదా లోకేష్ ? హైదరాబాద్ లో బారీ రాజభవనం కట్టారు, ఆ ఇంటి గహప్రవే శానికి ఎందుకు మీ మేనత్తను పిలవలేదు ? మీరు తల్లి గురించి మాట్లాడుతున్నారు కదా..

మీ నాన్నగారి తల్లికి మీరు ఎంత గౌరవం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి ఆస్తుల పంపకం గురించి అడుగుతున్నారు కదా? మీ తండ్రి చంద్రబాబు హెరిటేజ్ ఆస్తులలో మీ మేనత్తకి ఎంత వాటా ఇచ్చారు ? మీకు ఇలాంటి వ్యక్తిగత విషయాలు మాట్లాడే అర్హత ఉందా లోకేష్ ? ఇవేవీ చేయకుండా ప్రజలను మభ్యపెట్టటానికే మీరు ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు.

తన సొంత అన్నయ్య ముఖ్యమంత్రి అయితే ఎలాంటి భరోసా లభిస్తుందో ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో ఉన్నఆడబిడ్డలందరూ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ రకమైన భద్రత పొందింది. అదే మీ తండ్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కోడలి మగ బిడ్డను కంటానంటే అత్త ఒద్దంటుందా ? అంటూ ఆడబిడ్డ పుట్టుకనే అవహేళన చేశారు. ఆయన కుమారుడిగా మీరు ఏ మొహం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చే గౌరవం గురించి మాట్లాడుతున్నారు.మహిళలను గౌరవించే అలవాటు మీకుందా? ప్రధాని నరేంద్ర మోదీ గారి భార్యనే విమర్శించిన మీరా మహిళల గౌరవం గురించి మాట్లాడుతున్నారు. రూ.5 కోట్లు పెట్టి పవన్ కళ్యాణ్ తల్లిని మీరు ఐ%-%టీడీపీ ద్వారా విమర్శించిన విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అయిన గౌరవ నందమూరి తారకరామారావు గారి భార్య లక్ష్మీ పార్వతిని ఈ రోజుకి కూడా మీరు ఎంత దారుణంగా తూలనాడుతున్నారో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. లోకేష్ మహిళల గౌరవం గురించి మాట్లాడుతారు? ఇంకా మహిళలను మభ్యపెట్టడానికి ఎందుకు ప్రయత్నిస్తారు.

ఆడబిడ్డలను వేధించిన టీడీపీ నేతలపై చర్యలేవి?అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళా భద్రతపై చంద్రబాబు ఒకే పాట పాడతారు. ఆడబిడ్డ జోలికి ఎవరు వచ్చినా అదే వారికి ఆఖరి రోజు అని గొప్పగా చెబుతుంటారు. మాటల్లో తప్ప ఇది చేతల్లో ఎప్పుడూ అమలు కాలేదు. మీ టీడీపీ ఎమ్మెల్యే నజీర్ వేధింపులకు టీడీపీ మహిళా కార్యకర్త ఆత్మహత్యాయత్న చేసింది. మీ పార్టీ ఎమ్మెల్యేను అరెస్టు చేస్తారా చంద్రబాబూ ? కళ్యాణదుర్గంలో మీ ఎమ్మెల్యే అనుచరుడి వేధింపుల వల్ల నిండు గర్భిణీ ఆత్మహత్య చేసుకుంది. తన ఆవేదన వాయిర్ రికార్డ్ చేసింది. ఇంత దారుణంగా మీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలను వేధిస్తుంటే.. మీరు డైలాగులు చెప్పడం తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మీ ఎమ్మెల్యే ఆదిమూలం వేధింపులతో మన రాష్ట్రంలో రక్షణ లేక ఓ బాధిత మహిళ పక్కరాష్ట్రంలోకి వెళ్లి ప్రెస్మీట్ పెట్టింది. మీ పార్టీ నాయకుల వల్లే మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. మీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే రోజుకి 70 వరకు మహిళలపై అఘాయిత్యాల జరుగుతుంటే మీరు ఏం చేస్తున్నారని వరుదు కళ్యాణి నిలదీశారు

ఈ సమావేశం లో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పెడాడ రమణి కుమారి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సాది పద్మా రెడ్డి , మళ్ళ దేవి విశాలక్ష్మి, కార్పొరేటర్ శశికల జిల్లా ఉపాధ్యక్షురాలు పి శ్రీదేవి వర్మ , తదిత రాలు పాల్గొన్నారు

## భావితరాలకు స్ఫూర్తి.. గౌతు లచ్చన్న..





**శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర..**

**కురుపాం/పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు16:** భావితరాలకు స్ఫూర్తిదాయకం సర్దార్ గౌతు లచ్చన్న అని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు, సామాజిక కార్యకర్త డా.సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాదంతో అంటరాని తనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. హరిజన సేవా సంఘాన్ని స్థాపించి, వారి కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశాడని తెలిపారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అఖిల భారత కిసాన్ సభను నిర్వహించిన ఘనత ఆయనిదేనని తెలిపారు.రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలవడమే కాకుండా రైతుల హక్కులను కాపాడటానికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి ఇ.అప్పన్న, జిల్లా శాలివాహన కుమ్మరి సంఘ ప్రధాన కార్యదర్శి ఉరిటి యాదవ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాజంగిలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు.







**రాధాకృష్ణుల ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**చింతపల్లిపెన్ పవర్ ఆగష్టు 16:-** చింతపల్లి మండలం తాజంగి పంచాయతీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని రాధాకృష్ణుల మందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి, వార్డు సభ్యుడు కిల్లో సదాశివ, వైకాపా నాయకులు కోరాబు అంగద రావు, వంతల బాబురావు తదితరులతో పాటు గ్రామ పెద్దలు, అశేష భక్త జనం తరలివచ్చి రాధాకృష్ణుల ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికంగా తరలివచ్చిన భక్తులను నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలు ఆహుతులనుఆకట్టుకున్నాయిఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించడం తమ పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. భారతీయ ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలో రాధాకృష్ణుల వేషధారణలతో పాటు వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని గోపికల నడుమ ఉట్టి కొట్టే కార్యక్రమం ఆద్యంతం భక్తులు, చూపరులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సహా వందలాదిగా తరలివచ్చిన భక్తులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో అలరించారు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సెక్రటరీ గా కనకాల ఈశ్వరరావు



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, ఆగస్టు 16 :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ దక్షణ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నియమించబడిన రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర సెక్రటరీ గా కనకాల ఈశ్వరరావు నియమించటం జరిగిన సంధర్భం గా శ్రీ నగర్ అశీల్ మెట్ట వాసుపల్లి క్యాంప్ ఆఫీసు లో మాజీ శాసన సభ్యులు సౌత్ కో ఆర్డినేటర్ వాసుపల్లి గణేష్ కుమార్ని సన్మానించటం జరిగింది . ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షులు అధినేత జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు . అలాగే సౌత్ రథసారథి వాసుపల్లి గణేష్ కుమార్ కి కృతజ్ఞతలు అలాగే విశాఖ జిల్లా అధ్యక్షులు కె కె రాజు కి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజకి,మా వార్డ్ 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు కి ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బెవర మహేశ్, జిల్లా ఆర్టీఐ సెక్రటరీ ఆరుగులా రాజ్ కుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ మాజీ కార్యదర్శి అడపా శివ,జిల్లా యూత్ జెనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి,సౌత్ బీసీ సెల్ ప్రెసిడెంట్ బొండాడ వెంకటరమణ, ఆకులా శ్యామ్ కుమార్,పడాల సూర్యా, గౌరిపాటి శివ, పైబోడి శివ,వెంకటేష్, సుబ్బారెడ్డి, లంకె మహేశ్వరీ, పప్పు కమల, వార్డ్ %ంఎ% సెల్ సెక్రటరీ కోవెల కుంట్ల వరప్రసాద్,గొలగాని మధు, గండివలస పెంటయ్య,మరియుజిల్లా %డ% సౌత్ వివిధ పదవులలో ఉన్న జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపాల భరత్ జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గారావు ఎర్నిమాంబ టెంపుల్ ఛైర్మెన్ లండా రమణ 32వ వార్డ్ అధ్యక్షులు పిన్నింటి రాజా రెడ్డి కంచుముచ్చి సాగర్. సంపంగి సురేష్ మరియుసౌత్ వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు పాల్గోన్నారు

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 16 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టిడిపి యువనేత మౌర్యసింహ





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 16 :** శ్రీ కృష్ణాష్టమి శుభ సందర్భంగా 91,92వ వార్డ్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తనయుడు, టీడీపీ యువనేత పెతకంశెట్టి మౌర్య సింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 16 :** పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 91వ వార్డు, మద్దు బుజ్జికి రూ.27 వేల 114లు, 92వ వార్డు దాసరి తాతారావుకి రూ.20 వేల 227లు, గొందేసి వెంకటరమకు రూ.15 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మన ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న కుటుంబాలు ఎమ్మెల్యే గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లోకేష్ మీద అభిమానంతో తనకుమారుడుకి దేవాన్ష్ అని పేరు పెట్టుకొన్న అభిమాని

**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 16:**చోడవరం మండలం బెన్నవోలు కాపురస్తుడు మజ్జి. వెంకట్ చిన్నపటినుంచి టీడీపీ అంటే అభిమానము తో పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు అడుగుజాడల్లో నడుస్తూ కొంత కాలం కి చోడవరం నియోజకవర్గం టి ఎన్ ఎస్ ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు చేపడుతూ గ్రామమంలో ప్రజల మంచి చెడులు చూస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు అదే విధంగా పార్టీ మీద ప్రేమతో లోకేష్ మీద అభిమానం తో వెంకట్ వారి కుమారుడికి నామకరణం దేవాన్ష్ అని చేసారు దానికి గాను ఎమ్మెల్యే పార్టీ పెద్దలు నాయకులు టీడీపీ అభిమానులు సంతోషం వ్యక్త పరిస్తున్నారు



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శ్రమదానం చేసిన జిల్లా పోలీసులు



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 16 :** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రతే పునాది అన్న నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక శ్రమదానాన్ని నిర్వహించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్.బి.ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి నాయకత్వం వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, కార్యాలయ ప్రాంగణం, వాహనాల పార్కింగ్ స్థలాలు, రికార్డు గదులు, ఇతర విభాగాలను శుభ్రం చేశారు. చెత్త తొలగింపు, మొక్కల చుట్టూ కలుపు తీయడం, పరిసరాలను శుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలమని, ప్రతి ఒక్కరూ తమ నివాసాలు, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచే అలవాటు చేసుకోవాలి. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం పోలీసుల సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్లు, ప్లాస్టిక్ గ్లాసులు వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మితో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పరిశుభ్రతకు తమ వంతు కృషి అందించారు.

# ఘనంగా గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు



**గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పించిన వుమెన్ డిఎస్పీ**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 16 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, వుమెన్ పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఇ.శ్రీనివాసులు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గౌతు లచ్చన్న జయంతి, ఈ సంవత్సరం ఆయన 116వ జయంతి ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించబడుతోందని, గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, ప్రముఖ రాజకీయ నాయకుడు, బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, సామాజికవేత్త ఆయన చూపిన మార్గదర్శకత్వం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా పోలీసులు ఆయన ఆత్మస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన ఆలోచనలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొని లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న బెహరా భాస్కర రావు







**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 16 :** జీవీఎంసీ 91వ వార్డు, పాత గోపాలపట్నంలో శ్రీ వేణుగోపాల సహిత జగన్నాథస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పంచరాత్రి మహోత్సవములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే 98వ వార్డు, అప్పన్నపాలెంలో శ్రీ శాంతి గీతసేవా సంఘంవారి ఆధ్వర్యంలో శ్రీ గోపీజన వల్లభస్వామి దేవాలయంలో బెహరా భాస్కరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొంతిన నాగరాజు, బెహరా సత్యనారాయణ, అట్టా శంకర్, గొలగాన కనకరాజు, కొండబాబు, నైదాన ఈశ్వరరావు, శ్రీను, రాజు, రాము, సంతోష్, రామకృష్ణ, నాగేశ్వరరావు ఒమ్మి సత్యారావు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి అనుబంధ సంఘాల కమిటీ ఎన్నికలు

**పార్టీ మద్దతుతో 18 అనుబంధ సంఘాలకు నాయకుల ఎంపిక**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 16:**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో జీకే వీధిలో 18 అనుబంధ సంఘాల కమిటీలకు ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మండలంలోని 16 పంచాయతీలకు చెందిన టిడిపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి అనుబంధ సంఘానికి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను పార్టీ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ముఖ్యంగా,టీఎన్ఎస్ఎఫ్ కు గుంట బుజ్జిబాబు (అధ్యక్షుడు),ముక్కాలి ఐశ్వర్య (ప్రధాన కార్యదర్శి) ఎంపికయ్యారు.అంగన్వాడి విభాగానికి మామిడి నాగేంద్ర, సిరి బాల సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. తెలుగు యువతకు ముర్ల కోటేశ్వరరావు, దేశగిరి గంగాధర్, వర్తక సంఘానికి రాజారపు రాజులు, ఐటీడీపీకి ముర్ల భూపతి, సాగిన అనిల్ కుమార్, తెలుగు రైతు విభాగానికి కీల్లో సింహాచలం నాయకత్వం వహించనున్నారు.లీగల్ సెల్‌కు ముక్కలి మహేష్, ఎస్టీ సెల్‌కు పోతురాజు కృష్ణ, తిరుపల్లి మన్మథరావు, ట్రైకర్ విభాగానికి మొట్టడం రాజబాబు బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కొర్ర బలరాం, ముక్కలి మహేష్, మామిడి నాగేంద్ర, మొట్టడం వీర వెంకట ప్రసాద్, పాడి శ్రీనివాస్, లువ్వాబు మత్స్యరాజు, దేశగిరి గోవింద్, కొండముల గోవింద్, లకే రామారావు, ముర్ల భూపతి, కాకూరి వెంకటరమణ, పాడి కృష్ణ కుమార్, బేరా రాజబాబు, మొట్టడం శరబాన్నదొర, సాగిన రంగారావు, మామిడి చంటిబాబు, వేముల శ్రీను, కొర్రపోలు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న డీకే ఫౌండేషన్ అధినేత దొడ్డి కిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 16 :** కృష్ణాష్టమి శుభ సందర్భంగా జీవీఎంసీ 92వ వార్డ్, వెంకటాపురం మరయు 91వ వార్డ్, పాత గోపాలపట్నం ఏరియా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో డీకే ఫౌండేషన్ చైర్మన్ మరియు వైఎస్ఆర్సిపి స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ దొడ్డి కిరణ్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కమిటీవారు, సూరి బాబు, బాబు, రామకృష్ణ, తులసి, కళ్ళ మురళి, వర్మ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారతనగర్ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 16 :** జీవీఎంసీ 93వ వార్డు, భారతనగర్లో గల శ్రీ గోపీజన వల్లభ స్వామి వారి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పిలి కనకరాజు, దేవి సాంబ, వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, తమర్ల నర్సింగ్, బర్ల రాంబాబు, పీతల విష్ణుమూర్తి, జగదీష్, వేపాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే ఆదీప్ రాజ్





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 16 :** జీవీఎంసీ 94వ వార్డు పురుషోత్తపురంలో గల శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పిలి కనకరాజు, గండి రవికుమార్, జిల్లా ఉపాఅధ్యక్షులు దేవి సాంబ, పెందుర్తి మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, తమర్ల నర్సింగ్, ఆలయ కమిటీ చైర్మన్ కోరాడ చందు యాదవ్, ఆబోతు శ్రీను, యలమంచిలి శ్రీను, వేపాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యశోద బాలగోపాల యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు16:**11 వ వార్డ్ పాత ఆరిలోవ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీ యశోద బాలగోపాల యూత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలు నిర్వహించారు.

ఈ పూజ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొన్నారు.టిడిపి 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు 12వ వార్డు ఇన్చార్జి ఒమ్మి అప్పలరాజు.మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం.

**ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి**



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 16. పెన్ పవర్.**మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శనివారం నాడు కురుపాం శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి ప్రజాదర్బార్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి పత్రలు అందజేశారు.ఆమే సానుకూలంగా స్పందించి సమస్యలను క్షుణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం ఇచ్చి ఈ సమస్య త్వరగా పరిష్కారం అవ్వాలని,అధికారులకు ఆమె సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని. నియోజకవర్గంలో ఏ సమస్యలున్న నా వద్దకు తెలియజేయాలని ఆమె ప్రజా దర్బార్ కు విచ్చేసిన ప్రజలతో అన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు,కూటమి నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు అవగాహన ఫ్లెక్సీలు






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 16** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిధిలోని రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో గిరి యువత, వాహనదారులలో అవగాహన పెంచేందుకు రాష్ డ్రైవింగ్, తగిన పత్రాలు లేకుండా ప్రయాణించే వారిపై దృష్టిసారించారు.ఈ మేరకు ఎక్కువ ప్రమాదాలు జరిగే కూడళ్లలో అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్టు జీ.కే వీధి సీఐ వరప్రసాద్, ఎస్ఐ అప్పలసూరి తెలిపారు. యువతను రోడ్డు రక్షణకు ప్రోత్సహిస్తూ, ప్రమాదాలను నివారించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. పోలీసులు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నారని




తెలిపారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇన్సూరెన్సులు ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని వాహనదారులకు సూచించారు.

# భారీ వర్షాల కారణంగా కొండవాలు, లోతట్టు,

- మురికివాడ ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించే దిశగా
- వర్షాలు కారణంగా అప్రమత్తతపై టీవీ స్క్రోలింగ్ నిమిత్తం
- విశాఖ ప్రజలకు జీవీఎంసీ కమిషనర్ విజ్ఞప్తి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 16** :భారీ వర్షాల కారణంగా కొండవాలు, లోతట్టు, మురికివాడ ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించే దిశగా శిథిలావస్థలోనున్న భవనాలను గుర్తించి విశాఖ నగరంలో గల పటిష్టమైన సామాజిక భవనాలు, పాఠశాల భవనాలను అత్యవసర ఆశ్రయాలుగా జీవీఎంసీ సిద్ధం చేసింది . ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.నగరంలో డ్రైనేజీ లైన్లు, మేన్ హోల్స్ , అధికంగా నీరు పారే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవ డమైనదని ,త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ,అలాగే నీటి కాలుష్యం జరగకుండా చర్యలు చేపట్టడమైనది.వర్షాల కారణంగా దెబ్బతిన్న వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడం , కూలిన, విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టడమైనదని, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున నగరంలో శిథిలావస్థలోనున్న హోర్డింగులను గుర్తించి వాటిని వెంటనే తొలగించే ప్రక్రియ చేపట్టాలని, అగ్ని ప్రమాదాలు సంభవించినట్ల యితే ప్రజల రక్షణ దిశగా జీవీఎంసీ రీజినల్ అగ్నిమాపక అధికారి తగు చర్యలు సిద్ధంగా ఉండాలని జీవించే అధికారులకు కమిషనర్ ఆదేశాలు. వర్షాలు కారణంగా అప్రమత్తంగా ఉండేందుకు జీవీఎంసీ వాహనాలను, జనరేటర్లను, చెట్లను తొలగించే యంత్రాలను, జెసిబిలను, ట్రక్కులను, ఇంధనాలను , సమాచార రేడియో హ్యాండ్ సెట్ లను, తదితర అవసరమగు పరికరాలను సిద్ధం చేయాలని, అలాగే జోనల్, సచివాలయ పరిధిలో గల అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని రక్షణ చర్యలు దిశగా సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ అధికారులకు, ఇంజనీర్లకు, జోనల్ కమిషనర్లకు ఆదేశాలు ప్రజలు,స్థానిక ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి.నగరంలో గల ప్రజలు గృహాల్లో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వాడాలని, పిల్లలను నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆడనివ్వకూడదని, వర్షపు నీటిలో ప్రయాణం చేయకుండా ఉండాల ని , చెట్లు,హోర్డింగులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు క్రింద, శిథిలావస్థ భవనాల్లో ప్రజలు ఉండరాదని ప్రజలకు కమిషనర్ సూచించారు.అత్యవసర సహాయ కేంద్రంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జీవీఎంసీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే జీవీఎంసీ కంట్రోల్ రూమ్ లో గల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ప్రజలు సమాచారం తెలిపి సంప్రదించాలని, అలాగే జోనల్ కార్యాలయాల్లో కూడా సంప్రదించవచ్చు నని ప్రజలకు కమిషనర్ సూచనలు.



# మండలంలో ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు.





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 16.పెన్ పవర్.** మన్యం జిల్లాలో,పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జరిగే 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా.జిల్లా కలెక్టర్,శ్యాంప్రసాద్,రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు,గుమ్మడి.సంధ్యారాణి,పార్వతీపురం ఎన్డీఏకూటమి ఎమ్మెల్యే,బోనెల,విజయ్ చంద్ర.చేతుల మీదుగా,వివిధ శాఖల్లో విశేష ప్రతిభ కనబరిచిన,అధికారులకు,సిబ్బందికి మొత్తం 589 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఇందులో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండల రెవెన్యూ అధికారి,నిమ్మల.శేఖరం.ఎం.ఆర్.ఐ.శివరామకృష్ణల తోపాటు,వీఆర్వో,ఏ.గౌరమ్మ,ఎ,దిలీప్ కుమార్ లకు తమ ఉత్తమ సేవలను కనబరిచినందుకు మంత్రి,గుమ్మడి,సంధ్యారాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

# ఈ నెల20న చింతపల్లి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల రాక





- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి
- డి సి సి అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షుడు సుబ్బారావు

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 16:-** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టి లో ఉంచుకుని మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆ పార్టీ అల్లూరి జిల్లా మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వంతల సుబ్బారావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మన్య ప్రాంతంలో ఘన విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ పునాదులు వేసుకునేలా గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే శక్తి వంచన లేకుండా పాటుపడాలన్నారు. రాబోయే ఎన్నికలలో మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, రాహుల్ గాంధీకి ప్రధానమంత్రి పదవి బహుమతిగా ఎందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ నెల 20 వ తేదీన కాంగ్రెస్ పార్టీ దేశ నాయకులతో పాటు రాష్ట్ర ముఖ్య నాయకులు చింతపల్లి రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భం ఆయన కోరారు. ఈ సమావేశంలో గూడెం కొత్తవీధి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కిల్లో చిరంజీవి, మాజీ ఎంపీటీసీ గుంట జిన్ను, మాజీ సర్పంచ్ వంతల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి గురుమూర్తి, పాంగి రామకృష్ణ, మొట్టడం బాలరాజు,గెమ్మలి బొజ్జన్న, కృష్ణ, కొర్ర జగన్, తాంబెలి ఆనంద పాల్. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రింతాడలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న రైతులు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో శనివారం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా వరి నాట్లు నిర్వహించారు. ఫీల్డ్ డివిజన్ ఇన్‌చార్జ్ మరియు మాస్టర్ ట్రైనర్ వెంకట్ నేతృత్వంలో రైతులు లైన్ సోయింగ్ మరియు కాళీ బాటల విధానంలో వరి నాట్లు వేశారు.ఈ కార్యక్రమంలో రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ పాల్గొని, నాట్లకు ముందు వరి నారుని బీజామృతంతో శుద్ధి చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ విధానం ద్వారా మొక్కల ఎదుగుదల మెరుగుపడడమే కాక తెగుళ్ల ప్రభావం కూడా తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా ప్రకృతి విధానంలో సాగు చేయడం ద్వారా భూమి ఆరోగ్యంగా ఉండేలా చూస్తామన్నారు.ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ యు. సత్యనారాయణ, జి. ఆనంద్, వి. వెంకటలక్ష్మి, టి. రాంబాబు తదితరులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు స్వీకరించి భవిష్యత్తు తరాలకు రసాయనముల రహిత భద్రమైన ఆహారం అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలంటూ రైతులను ఉత్సాహపరిచారు.

# 12 వ వార్డులో ఆనందోత్సవాలతో కృష్ణాష్టమి వేడుకలు







పెద్దగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం

ఈస్ట్ ద్వారక కృష్ణాలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం తోటగరువు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 16,** జీవీఎంసీ12 వ వార్డ్ పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం,తోటగరువు ఈస్ట్ ద్వారక శ్రీకృష్ణదేవాలయంలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యువజన సేవా సంఘం నిర్వహించిన కార్యక్రమంలో గొలగాని శ్రీనివాస్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణుని వేషధారణలో మోహిత్ అందరిని ఆకట్టుకున్నాడు.

కృష్ణ భజనలు,నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాల్లో అందరినీ అలరించాయి. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాయపురాజుపేట పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్ల ప్రమాణ శ్రీకారంలో ఎమ్మెల్యే






**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 16:** చోడవరం మండలం రాయపురాజు పేట, నర్సాపురం, శేమునాపల్లి మూడు గ్రామాలకు ఉమ్మడి పిఎసిఎస్ కో- ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా బొడ్డేడా వెంకట అప్పారావు, డైరెక్టర్లు గా దాడి. కృష్ణ, తెలుగుచర్ల మహేష్ ఎన్నికయ్యారు వీరి ప్రమాణ శ్రీకారం ఎమ్మెల్యే చేతుల మీదగా జరిగింది బ్యాంకు సిబ్బంది సి ఈ ఓ మళ్ళా సంతోష్ రావు, క్యాష్ ఇయర్ రోహిణి ఆధ్వర్యంలో సంతకాలు చేసి పేపర్స్ అందచేశారు,అనంతరం వీరిని పిఎసిఎస్ లో గ్రామ పెద్దలు సమక్షంలో సత్కరించటం జరిగింది.దినికి ఎమ్మెల్యే తో పాటు అతిథిగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,మండలపార్టీ అధ్యక్షులు మత్స్య రాజు రాయపురాజుపేట సర్పంచ్ రామానాయుడు, ఎంపీటీసీ నాయుడు,కర్రి కృష్ణ,శేమునాపల్లి ఎక్స్ సర్పంచ్ జయప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకుడు దాడి. రమేష్,జనసేన పార్టీ నాయకులు యల్లపు సురేష్, ప్రశాంత్,తదితర నాయకులు పాల్గున్నారు.

# చింతపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి

## యూనిట్ ఏర్పాటు చేయకపోతే దీక్షకు సిద్ధం

### ఎంపీపీ కోరాబు అనూష దేవి

### జడ్పిటిసి పోతురాజు బాలయ్య



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 16 :-** చింతపల్లి మండల ప్రజా పరిషత్ ఎంపీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య డిమాండ్ చేశారు అత్యధిక కాఫీ పంట దిగుబడులు చింతపల్లి జికె వీధి కొయ్యూరు మండలంలో పండుతుందని కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లిలో ఎంతో అనుకూలంగా ఉంటుందని యూనిట్ ఏర్పాటుకు అవసరమైన భూమి స్థానికంగా అందుబాటులో ఉందన్నారు అన్ని అవకాశాలు ఈ ప్రాంతంలోఉన్న, మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో ఈ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూటం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు,, కాఫీ పంట జికె వీధి చింతపల్లి కొయ్యూరు జి మాడుగుల మండలాల్లో 80 శాతం పైగా పండుతుంది, మిగిలిన మండలాల్లో 20శాతం కాఫీ పంట పండుతుంది, అంతర్జాతీయంగా పేరుగాంచిన కాఫీ దిగుబడులు మన్యం వాసులు ఉపాధి అవకాశాలు మైదాన ప్రాంతం వాసులకు అని ప్రశ్నించారు ఇప్పటికే జీవో నెంబర్ త్రీ రద్దు తో పాటు చింతపల్లిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన వంటి డైరీ ఫారం, పట్టు పరిశ్రమ శాఖ ఎత్తివేతతో ఎన్నో విధాలుగా గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా గిరిజన యూనివర్సిటీ తరలించి పోవడంతో పాటు నవోదయ పాఠశాలకు 22 ఎకరాల స్థలాన్ని సేకరించి కూడా పట్టించుకోలేదన్నారు ఇటీవల ఎత్తివేతకు సిద్ధమైన సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలను కూడా పోరాటం చేసి నిలుపుదల చేసుకోగలిగా ఉన్నారు ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలకు గండి కొట్టడం వల్లనే ఎంతోమంది గిరిజన నిరుద్యోగులకు ఉపాధి లేక జీవనం దుర్భరంగా మారుతుంది అన్నారు కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లిలో ఏర్పాటు చేస్తే ఎంతోమంది గిరిజన ఉద్యోగులకు ప్రత్యక్షంగా ప్రవేశంగా ఉపాధి దొరుకుతుందని గిరిజన రైతన్నకి నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లిలో ఏర్పాటు చేస్తే మన్యప్రాంత మేధావులు రైతాంగం ఉద్యోగ ఉపాధ్యాయ యువత అన్ని రాజకీయ పార్టీలు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు

# వైసీపీ వార్నింగులు. ఎవరూ పట్టించుకోవట్లేదా ..!



**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయాల్లో ఉన్న నాయకులు విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం తప్పుకాదు. కానీ, లెక్క పత్రం లే కుండా... చేసే విమర్శలను ఎవరూ హర్షించరు. పైగా.. బలమైన కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు మరింత ఆలోచించుకుని వ్యవహరించాలి. ఒక మాట అంటే.. నాలుగు మాటలు ఎదురు వచ్చే పరిస్థితి వైసీపీకి ఎదురవుతోంది. ఈ విషయాన్ని నాయకులు లైట్ తీసుకుంటున్నారో.. లేక.. ఏం జరుగు తోందో తెలియదు కానీ, వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు గాలి వాటంగా ఉన్నాయన్న విమర్శలు వస్తు న్నాయి.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి మాజీ మంత్రి అంబటి చేసిన వ్యాఖ్య లు బూమరాంగ్ అయ్యాయి. ఎక్కడో వేరే రాష్ట్రంలో జరిగిన ఎన్నికల రిగ్గింగ్ దృశ్యాలను ఇక్కడ జరిగినట్టు గా ఆయన పోస్టు చేయడం.. వాటికి వ్యాఖ్యానాలు కూడా జోడించడం.. పార్టీని అభాసుపాల్జేసింది. ఈ పరి ణామాలపై పార్టీ అంతర్మథనం చెందే పరిస్థితి వచ్చింది. కానీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిం ది. ఈ ఒక్కటే కాదు.. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించకుండానే.. ఈ పథకం ఫెయిల్ అయిందంటూ .. వైసీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.కానీ, సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన తర్వాత.. మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ నేతలు అప్పటి వరకు చేసిన విమర్శలు గాలికి కొట్టుకుపోయాయి. నిజానికి ఏదైనా పథకంపై విమర్శలు చేయాలని అనుకున్నప్పుడు ఖచ్చితమైన లెక్కలు వేసుకుని ముందుకు సాగాలి. ఆధారాలతో ముందుకు రావాలి. లేకపోతే.. ఏ పార్టీకైనా ఇబ్బందులు తప్పవు. అసలే వైసీపీపై ఇంకా ఇంకా వ్యతిరేకత ను పెంచే క్రమంలో కూటమి ప్రభుత్వం దూకుడుగా ముందుకుసాగుతోంది. 11 సీట్లే వచ్చాయి కదా.. అని వైసీపీని వదిలి పెట్టడం లేదు.ఈ నేపథ్యంలో వైసీపీ వేసే ప్రతి అడుగూ కీలకంగా మారాల్సిన అవసరం ఉందని సీనియర్లు చెబుతున్నా రు. ఏదో మీడియా ముందుకువ చ్చి అన్నామంటే అన్నాం అన్నట్టుగా విమర్శలు చేస్తే.. ప్రయోజనం ఉండకపోగా.. పార్టీకి మరింత చేటు వస్తుందని కూడా చెబుతున్నారు. పార్టీ అధినేత జగన్ సైతం.. ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇటీవల వర్షాలకు పొలాల్లోకి నీరు చేసింది. ఆ వెంటనే కలెక్టర్‌రైతులకు పరిహారం ఇచ్చేశారు. మరి ఈవిషయం తెలిసో.. తెలియకో జగన్ విమర్శలు చేశారు. కానీ, అవి విఫలమయ్యాయి. ఇలా.. వైసీపీ చేస్తున్న పనులు ఆ పార్టీకి ఎదురు తిరుగుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతుండడం గమనార్హం.

# భారత్ పై ట్రంప్ పగటి కలలు ఎప్పటికీ నెరవేరవు



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్, రష్యా దేశాల మధ్య చమురు వ్యాపారంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రష్యాకు పెద్ద కొనుగోలుదారు అయిన భారత్ ఆ దేశానికి దూరమైందని ట్రంప్ పేర్కొన్నారు. కానీ, గణాంకాలు మాత్రం దీనికి విరుద్ధంగా ఉన్నాయి. జాతీయ ప్రయోజనాల ఆధారంగా భారత్ తన విధానాలను రూపొందించుకుంటుందనే వాస్తవాన్ని ఈ వ్యాఖ్యలు విస్మరించాయి.

**ట్రంప్ వ్యాఖ్యలు**

ట్రంప్ తన ఒక ఇంటర్వ్యూలో "భారత్ రష్యాకు పెద్ద మద్దతుదారు కాదు, రష్యా తన అతిపెద్ద వినియోగదారుని కోల్పోయింది" అని వ్యాఖ్యానించారు. పుతిన్‌తో జరగబోయే శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అంతేకాకుండా, అవసరమైతే "సెకండరీ టారిఫ్‌లు" విధించడానికి వెనుకాడబోనని, అది "వినాశకరమైన" నిర్ణయం అయినప్పటికీ అమెరికా ప్రయోజనాల కోసం అమలు చేస్తామని హెచ్చరించారు.

**వాస్తవాలు**

ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా, భారత్ రష్యా నుండి చమురు కొనుగోలును తగ్గించలేదు. కెప్లెర్ నివేదికల ప్రకారం, జూలైలో భారత్ రోజుకు 16 లక్షల బ్యారెళ్ల చమురు కొనుగోలు చేయగా, ఆగస్టులో అది 20 లక్షల బ్యారెళ్లకు పెరిగింది. ఇది భారత్ తన జాతీయ ప్రయోజనాల ఆధారంగా వ్యవహరిస్తుందనే వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం భారత్‌కు ఆర్థికంగా లాభదాయకం. అంతేకాక, చమురు సరఫరాదారుల జాబితాలో అమెరికా ఐదవ స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ మాటలు వాస్తవాలకు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి.

**- అంతర్జాతీయ సంబంధాలు, జాతీయ ప్రయోజనాలు**

ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాల ఆధారంగా విదేశాంగ విధానాన్ని రూపొందించుకుంటుంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా చోటు చేసుకునే పరిణామాలు, యుద్ధాలు, ఆర్థిక పరిస్థితులు ఆయా దేశాల నిర్ణయాలపై ప్రభావం చూపుతాయి. ఈ విషయంలో భారత్ కూడా అదే చేసింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యా నుండి రాయితీ ధరల వద్ద చమురు లభించడం భారత్‌కు ఒక గొప్ప అవకాశం. ఇది భారత్ తన ఇంధన భద్రతను బలోపేతం చేసుకోవడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

**భవిష్యత్తు సవాళ్లు**

ట్రంప్ "సెకండరీ టారిఫ్‌లు" విధించే హెచ్చరిక ఒక తీవ్రమైన సవాల్. అయినప్పటికీ, అంతర్జాతీయ చట్టాలు, వాణిజ్య ఒప్పందాలను పరిగణనలోకి తీసుకుంటే అటువంటి చర్యలు అంత తేలిక కాదు. ఒకవేళ అమెరికా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే అది ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై, ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔ%) వంటి సంస్థలు ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తాయి.డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు అతని రాజకీయ ఆలోచనలకు, అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ఉండవచ్చు. కానీ అవి వాస్తవాలను, గణాంకాలను ప్రతిబింబించడం లేదు. భారత్ వంటి దేశాలు కేవలం ఇతర దేశాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా తమ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాయనేది స్పష్టం. కాబట్టి, భారత్‌పై ట్రంప్ చూస్తున్న 'పగటి కలలు' ఎప్పటికీ నెరవేరవు.

# అమ్మతనం అంగడి సరుకు చేస్తున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:**సంతానం పొందాలనేది ప్రతీ దంపతుల కల.. తమ ఒడిలో పిల్లలను ఆడించాలని తహతహలాడుతుంటారు. మారుతున్న జీవిన శైలి.. ఉద్యోగ, వ్యాపార ఒత్తిళ్లు, వాతావరణ పరిస్థితులు, జన్యు లోపాలు, ఇతర అంశాల కారణంగా కొంత మంది దంపతులు సంతానానికి దూరమవుతున్నారు. అయితే ఈ సమస్య ఏటేటా పెరుగుతూ వస్తుండడం ఆందోళన కలిగించే అంశమే. అయితే సంతానం పొందలేని దంపతులు దత్తత మార్గం కాకుండా ఇతర మార్గాల సంతానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఇది విజయవంతమైన ప్రక్రియ అని అంతా భావిస్తూ వచ్చారు. కానీ ఇటీవలి పరిణామాలు విస్మయానికి గురి చేస్తున్నాయి. తమ అనుకున్న సంతానం పరాయి వాళ్లు అని తేలుతుండడం జీర్ణించుకోలేకపోతున్నారు.సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఘటన మరువకముందే మేడ్చల్ జిల్లాలో మరో అక్రమ సరోగసీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కమర్షియల్ సరోగసీ, అక్రమ అండాల వ్యాపారం చేస్తున్న ఏడుగురు మహిళలు, ఓ పురుషుడిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు.పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, నిందితులు పేదింటి యువతులను లక్ష్యంగా చేసుకుని వారిని సరోగసీ, అండాల దానం చేయడానికి ప్రలోభపెడుతున్నట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసింది. . వారికి కేవలం నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చి, సరోగసీ ద్వారా పిల్లలు కనిపించుకునే తల్లిదండ్రుల నుంచి మాత్రం రూ. 20 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తేలింది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి అలియాస్ లక్ష్మి (45), ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి (23) కీలకంగా వ్యవహరిస్తున్నారని పోలీసులు తెలిపారు.

**జైలు శిక్ష పడినా మారని తీరు..**

లక్ష్మి గతంలో ముంబైలో పిల్లల అమ్మకం, అక్రమ సరోగసీ కేసులో అరెస్టయి జైలు కెళ్లారు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష కూడా అనుభవించారు. జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా తన వైఖరి మార్చుకోకుండా మళ్లీ అదే తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత తన కుమారుడు, కూతురుతో కలిసి పాత పద్ధతిలోనే ఈ దందాను కొనసాగించినట్లు దర్యాప్తులో బయటపడింది.

**ఏజెంట్ల ద్వారా వివరాలు..**

సోదాల్లో లక్ష్మి ఇంటి నుంచి ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, గర్భాధారణ మందులు, హార్మోన్ ఇంజక్షన్లు పెద్దఎత్తున స్వాధీనం చేశారు. అదనంగా, పలు ఐవీఎఫ్ సెంటర్లను ఆశ్రయించిన దంపతుల వివరాలను ఏజెంట్ల ద్వారా సేకరించిన ఆధారాలు కూడా లభించాయి.

**ఆ వైద్యశాలలతో సంబంధాలు..**

లక్ష్మి హెగ్డే హాస్పిటల్‌తో పాటు అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఈవీఎఫ్ ఐవీఎఫ్, ఫర్టి కేర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు కొనసాగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వైద్యశాలలతో ఉన్న అనుబంధాలపై లోతుగా విచారణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.

**చీకటి కోణాలపై మరింత దర్యాపు..**

ఇలాంటి అక్రమ సరోగసీ నెట్‌వర్క్‌లు పేద మహిళలను వలలో వేసుకుని తమ ప్రయోజనాల కోసం దోపిడీ చేస్తున్నాయని పోలీ సులు పేర్కొంటున్నారు. ఈ కేసు వెనుక మరెన్ని చీకటి కోణాలు ఉన్నాయో అనే అనే దానిపైనా దర్యాప్తు సాగుతోంది.

# మహిళా పొలిటీషన్స్ కు 'ఆ రోజులు' పెద్ద సవాల్ : కంగనా రనౌత్



**హైదరాబాద్ పెన్ పవర్:**స్టార్ హీరోయిన్ బాలీవుడ్ ను ఏలిన కంగనా రనౌత్ రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తొలి ఎన్నికల్లో ఎంపీగా గెలిచి తన సత్తా చాటారు బాలీవుడ్ క్వీన్ కంగనా. సినిమాల్లోనే కాదు నిజ జీవితంలోనూ సవాళ్లు ఎదుర్కొవడానికి సిద్ధపడుతుంటారు. ఇక తను చేసే వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారుతుంటాయి. సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు కంగనా. మహిళా సాధికారత, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించే విషయం ఏ మాత్ర వెనుకాడరు. తాజాగా మహిళలు ఎదుర్కొనే ఒక సున్నితమైన సమస్యపై స్పందించారు కంగనా.

ఢిల్లీలో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆమె రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాల గురించి వెల్లడించారు. మహిళలు పీరియడ్స్ సమయంలో పరిశుభ్రత కాపాడుకోవడం, ముఖ్యంగా దీర్ఘకాల ప్రయాణాలు చేసే రాజకీయ నాయకురాలిగా ఉంటే ఎంత కష్టమో వివరించారు.

**"రాజకీయాల్లో లగ్జరీలు లేవు"**

"నటిగా ఉన్నప్పుడు షూటింగ్‌లో పూర్తి సౌకర్యాలు ఉండేవని చెప్పుకొచ్చారు. కారవ్యాన్లు, స్నానం చేసే సదుపాయాలు, కావలసినంత సౌలభ్యం ఉంటుందని వెల్లడించారు. కానీ రాజకీయ పర్యటనల్లో రోజుకు 12 గంటలకు పైగా బస్సుల్లో, రోడ్ల మీద ప్రయాణించాల్సి ఉంటుందని, మధ్యలో మరుగుదొడ్లు కూడా లభించవంటూ ఇబ్బందుల గురించి చెప్పుకొచ్చారు. ఇది తన సమస్య మాత్రమే కాదని, ఇతర మహిళా ఎంపీలకు కూడా పెద్ద సమస్యే" అని ఆమె చెప్పుకొచ్చారు.

**సంప్రదాయాలపై వ్యక్తిగత అనుభవం**

మహిళలు పీరియడ్స్ సమయంలో ఆలయాల్లోకి, వంటగదిలోకి వెళ్లరాదనే నమ్మకాలపై తన అనుభవాన్ని కూడా పంచుకున్నారు. "చిన్నప్పుడు నేను కూడా ఆ నియమాలు పాటించాను. అయితే నా తల్లి ఎప్పుడూ ఇది విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం అని చెప్పేది. ఆ రోజుల్లో నేను చాలా అసహనంగా ఉండేదాన్ని, ఏ పనిపట్ల ఆసక్తి ఉండేది కాదు. అందుకే వంట చేయకపోవడం, పనులు చేయకపోవడం మంచిదే" అని తెలిపారు.

**గ్రామీణ సమాజంలో ఇంకా మూఢనమ్మకాలే**

ఈ సందర్భంగా ఆమె గ్రామీణ ప్రాంతాల్లో పీరియడ్స్ చుట్టూ ఇంకా రహస్య భావజాలం, ఆధ్యాత్మిక అడ్డంకులు కొనసాగుతున్నాయని గమనించారు. "మహిళల శరీరంలో సహజంగా జరిగే ఈ ప్రక్రియను సమాజం అర్థం చేసుకోవాలి. ఈ సమయంలో మహిళలు విశ్రాంతి తీసుకునేలా వాతావరణం కల్పించాలి" అని కంగనా పిలుపునిచ్చారు.

**స్త్రీలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి..**

మహిళల మాసిక సమస్యలను ఓపెన్‌గా చర్చించడం ద్వారా సమాజం మార్పు దిశగా అడుగులు వేయగలదని కంగనా అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని పెద్ద ఎత్తున చర్చించేలా అవగాహన కార్యక్రమాలు జరగాలని ఆమె సూచించారు.

# ఈ సంకేతాలుంటే మీ గుండెకు ముప్పే.. ముందుగా మేలుకోండి



**హైదరాబాద్ పెన్ పవర్:**మన శరీరం లోపల ఏదైనా సమస్య ఉన్నప్పుడు అది బయటికి కొన్ని సూచనల రూపంలో సంకేతాలు ఇస్తుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యం బలహీనమైతే శరీరం ఇచ్చే చిన్న చిన్న మార్పులను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చు. గుండె సరిగా పనిచేయకపోతే రక్తప్రసరణలో ఆటంకాలు కలుగుతాయి. దీని ప్రభావం నేరుగా శ్వాస, అలసట, శరీర కదలికలపై పడుతుంది. వైద్య నిపుణుల సూచనల ప్రకారం గుండె బలహీనంగా ఉన్నప్పుడు కనిపించే కొన్ని ముఖ్య సంకేతాలు ఇవి.

**1. తరచూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది**

సాధారణ పనులు చేస్తున్నప్పటికీ శ్వాస ఆడకపోవడం, మెట్లు ఎక్కినప్పుడు లేదా నడిచినప్పుడు గాలి ఆడకపోవడం గుండె బలహీనత సంకేతం కావచ్చు.

**2. చేతులు, కాళ్ల వాపు**

గుండె బలహీనమై రక్తప్రసరణలో అంతరాయం కలిగితే శరీరంలోని ద్రవాలు నిల్వ అవుతాయి. దీంతో కాళ్లు, పాదాలు, చేతులు వాపు వస్తాయి.

**3. తరచూ అలసట**

చిన్న పనులు చేసినా శరీరం బలహీనంగా అనిపించడం, శక్తి తగ్గిపోవడం గుండె సరిగా పని చేయకపోవడానికి సూచన కావచ్చు.

**4. ఛాతిలో బరువు లేదా నొప్పి**

ఛాతీలో బరువుగా అనిపించడం, ఒత్తిడి కలగడం, కొన్నిసార్లు నొప్పి రావడం గుండె సంబంధిత సమస్యలకు సంకేతమని వైద్యులు చెబుతున్నారు.

**5. రాత్రి నిద్రలో ఇబ్బంది**

పడుకునే సమయంలో ఊపిరి ఆడకపోవడం, దగ్గు రావడం, నిద్ర లేచి కూర్చోవాల్సి రావడం గుండె బలహీనతను సూచిస్తుంది.

**6. గుండె వేగం అసాధారణంగా మారడం**

కొన్నిసార్లు గుండె వేగంగా కొట్టుకోవడం, కొన్నిసార్లు నెమ్మదిగా దడపడం వంటి పరిస్థితులు గుండె బలహీనంగా ఉన్నప్పుడు తరచూ కనిపిస్తాయి.

**ఎప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి?**

ఈ లక్షణాలు తరచుగా కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. గుండె బలహీనతను ప్రారంభ దశలో గుర్తిస్తే మందులు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా పరిస్థితిని నియంత్రించవచ్చు.

**జాగ్రత్తలుజి**

సరైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, మితమైన నిద్ర, మానసిక ఒత్తిడిని అధిగమించడం

# రష్యా, చైనా, భారత్ ఒక్కటైతే.. అమెరికాకు ప్రమాదమే..

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విదేశీ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా భారతదేశంపై విధించిన వాణిజ్య సుంకాలు అమెరికాకు వ్యూహాత్మకంగా ఎంత ప్రమాదకరమో ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలు రష్యా, చైనా, భారతదేశాలను ఒక కూటమిగా దగ్గర చేస్తాయని, ఇది అమెరికాకు భారీ నష్టం కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.

**-భారత్‌పై సుంకాల వెనుక కారణం**

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న కారణంగా భారతదేశంపై అమెరికా 25 శాతం అదనపు సుంకం విధించింది. కానీ, రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న చైనాపై మాత్రం ఎలాంటి సుంకాలూ విధించకపోవడంపై బోల్టన్ అన్యాయమని మండిపడ్డారు. ఈ పక్షపాత వైఖరి భారత్‌లో తీవ్ర అసంతృప్తికి కారణమైందని ఆయన వెల్లడించారు.

**-వ్యూహాత్మక ప్రమాదం: మోస్కో, బీజింగ్, ఢిల్లీ**

బోల్టన్ తన వ్యాఖ్యలలో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించారు: "మాస్కో, బీజింగ్, ఢిల్లీ ఒక్కటైతే అమెరికాకు వ్యూహాత్మకంగా భారీ నష్టం జరుగుతుంది." భారత్‌పై సుంకాలు విధించడం వల్ల ఈ మూడు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని, ఇది ట్రంప్ ప్రభుత్వం చేసిన అతి పెద్ద పొరపాటని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా, చైనా, భారత్ మధ్య సంబంధాలు ఇప్పటికే అమెరికాకు ఆందోళన కలిగిస్తున్నాయని బోల్టన్ గుర్తు చేశారు. గతంలో పుతిన్ భారత్ పర్యటన, ప్రధాని మోదీ చైనా పర్యటనలు ఈ ఆందోళనలను మరింత పెంచాయని ఆయన పేర్కొన్నారు.

**-భవిష్యత్ సవాళ్లు**

రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్‌ను సందర్శించనుండటం, అదే విధంగా ప్రధాని మోదీ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతుండటం వంటి పరిణామాలు అమెరికాకు కొత్త వ్యూహాత్మక సవాళ్లను సృష్టిస్తాయని బోల్టన్ స్పష్టం చేశారు.

ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు భారతదేశాన్ని అమెరికా నుంచి దూరం చేసి, చైనా-రష్యా వైపు మరింత దగ్గర చేసే అవకాశాలు ఉన్నాయని జాన్ బోల్టన్ గట్టిగా హెచ్చరించారు. ఈ నిర్ణయాలు అమెరికా ప్రపంచ నాయకత్వానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

# పంత్ గాయం ఎఫెక్ట్: క్రికెట్‌లో కొత్త రూల్ తీసుకువచ్చిన బీసీసీఐ

- దేశవాళీ క్రికెట్‌లో బీసీసీఐ సరికొత్త నిబంధన
- తీవ్ర గాయాలైతే ఆటగాడిని మార్చుకునే అవకాశం
- అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంకా అమలు కాని నియమం




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్‌లో ఒక ముఖ్యమైన మార్పు చోటుచేసుకోనుంది. ఇటీవల రిషభ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు తీవ్రంగా గాయపడి జట్టుకు దూరమవ్వడంతో, టీమ్‌లు నష్టపోకుండా ఉండేందుకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బీసీసీఐ) ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. దీనిని 'సీరియస్ ఇంజ్యూరీ రీప్లేస్‌మెంట్'గా పిలుస్తున్నారు. ఈ నియమం 2025-26 దేశవాళీ సీజన్ నుంచి అమల్లోకి రానుంది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌లో భారత ఆటగాడు రిషభ్ పంత్ పాదానికి ఫ్రాక్చర్ కావడం, ఇంగ్లండ్ ఆటగాడు క్రిస్ వోక్స్ భుజం డిస్‌లొకేషన్‌కు గురికావడంతో ఇరు జట్లు 10 మందితోనే ఆడాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితులను నివారించేందుకే ఈ కొత్త రూల్‌ను తీసుకొచ్చారు. ఇప్పటికే కంకషన్ (తల గాయం) కోసం రీప్లేస్‌మెంట్ నిబంధన ఉన్నప్పటికీ, ఇతర తీవ్ర గాయాలకు ఆ అవకాశం లేదు. ఆట మధ్యలో ఎవరైనా ఆటగాడు బంతి తగలడం వల్ల ఎముక విరగడం, తీవ్రమైన కోత లేదా కీలు స్థానభ్రంశం వంటి గాయాలపాలైతే, అతని స్థానంలో సమాన నైపుణ్యం ఉన్న మరో ఆటగాడిని తీసుకునేందుకు ఈ నిబంధన వీలు కల్పిస్తుంది. ఈ రీప్లేస్‌మెంట్‌కు మ్యాచ్ రిఫరీ తప్పనిసరిగా ఆమోదం తెలపాలి. గాయం తీవ్రతను నిర్ధారించడానికి ఆయన వైద్యులు, ఫీల్డ్ అంపైర్లతో చర్చిస్తారు. టాస్ సమయంలో ప్రకటించిన సబ్‌స్టిట్యూట్ జాబితా నుంచే ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంపిక చేసుకోవాలి. ఒకవేళ వికెట్ కీపర్ గాయపడి, జాబితాలో మరో కీపర్ లేకపోతే బయటి నుంచి కూడా అనుమతించే అవకాశం ఉంది. గాయపడిన ఆటగాడికి ఉన్న హెచ్చరికలు లేదా పెనాల్టీ సమయం కొత్తగా వచ్చిన ఆటగాడికి కూడా వర్తిస్తాయి.

**పరిమిత ఓవర్లకు వర్తించదు!**

ఈ కొత్త నిబంధన కేవలం సీకే నాయుడు ట్రోఫీ (అండర్-19)తో పాటు ఇతర మల్టీ-డే డొమెస్టిక్ టోర్నమెంట్‌లకు మాత్రమే వర్తిస్తుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ వంటి పరిమిత ఓవర్ల మ్యాచ్‌లకు గానీ, ఐపీఎల్‌కు గానీ ఇది వర్తించదని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఈ నిబంధనను ఐసీసీ అంతర్జాతీయ స్థాయిలో అమలు చేయడం లేదు. అయితే, భారత దేశవాళీ క్రికెట్‌లో దీని ఫలితాలను బట్టి భవిష్యత్తులో టెస్ట్ క్రికెట్‌లోనూ ఇలాంటి మార్పులపై చర్చ జరిగే అవకాశం ఉంది.

# పాక్ క్రికెటర్లకు పీసీబీ షాక్.. జీతాల్లో భారీ కోతకు రంగం సిద్ధం

- పేలవ ప్రదర్శనతో పాక్ ఆటగాళ్లపై పీసీబీ ఆగ్రహం
- క్రికెటర్ల సెంట్రల్ కాంట్రాక్టుల్లో మార్పులకు యోచన
- ఐసీసీ ఆదాయంలో 3 శాతం వాటాను తొలగించే అవకాశం
- ఇటీవల వెస్టిండీస్ చేతిలో చరిత్రాత్మక ఓటమి ఎఫెక్ట్
- అన్ని ఫార్మాట్లలోనూ నిరాశపరుస్తున్న పాకిస్థాన్ జట్టు




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్‌లో పేలవ ప్రదర్శనతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలేలా ఉంది. వరుస ఓటములతో నిరాశపరుస్తున్న బాబర్ అజామ్, మహమ్మద్ రిజ్వాన్ వంటి కీలక ఆటగాళ్ల జీతాల్లో కోత విధించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఇటీవలే వెస్టిండీస్ చేతిలో వన్డే సిరీస్‌ను ఘోరంగా కోల్పోవడం ఈ అంశానికి మరింత బలాన్నిచ్చింది. ఈ ఏడాది పాకిస్థాన్ ప్రదర్శన అన్ని ఫార్మాట్లలోనూ అత్యంత దారుణంగా ఉంది. ఆడిన 11 వన్డే మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి, మిగతా వాటిలో ఘోరంగా విఫలమైంది. ఇక టీ20ల విషయానికొస్తే, 14 మ్యాచ్‌లకు గానూ ఏడింటిలో గెలిచి, మరో ఏడింటిలో ఓటమి పాలైంది. టెస్టుల్లోనూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క విజయాన్ని నమోదు చేసింది. ఈ గణాంకాలు జట్టు ఆటతీరుకు అద్దం పడుతున్నాయి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్ ఓటమి పాకిస్థాన్ క్రికెట్ చరిత్రలోనే ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. 1991 తర్వాత విండీస్ చేతిలో పాక్ ద్వైపాక్షిక వన్డే సిరీస్ కోల్పోవడం ఇదే ప్రథమం. చివరి వన్డేలో ఏకంగా 202 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం జట్టును తీవ్రంగా దెబ్బతీసింది.

ఈ నేపథ్యంలో ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టుల నుంచి ఒక కీలక నిబంధనను తొలగించాలని పీసీబీ భావిస్తున్నట్టు 'క్రికెట్ పాకిస్థాన్' నివేదిక వెల్లడించింది. రెండేళ్ల క్రితం సీనియర్ ఆటగాళ్ల ఒత్తిడి మేరకు, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుంచి వచ్చే ఆదాయంలో 3 శాతం వాటాను ఆటగాళ్లకు ఇచ్చేలా పీసీబీ అంగీకరించింది. ప్రస్తుతం ఈ నిబంధనను కాంట్రాక్టుల నుంచి తొలగించాలని బోర్డు నిర్ణయించినట్లు సమాచారం. కొన్ని చట్టపరమైన చిక్కుల వల్ల ఈ ఏర్పాటును వెంటనే రద్దు చేయలేకపోయినా, రాబోయే కొత్త కాంట్రాక్టులలో ఈ నిబంధనను చివరిసారిగా చేర్చి, ఆ తర్వాత పూర్తిగా ఎత్తివేయాలని పీసీబీ యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

# ఆ దెబ్బకు అఫ్రిది నోరు మూశాడు: ఇర్ఫాన్ పఠాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది నోటి దురుసు ఇప్పుడే కాదు.. అతడు ఆడే రోజుల్లోనూ ఎక్కువే. దాంతో ఇర్ఫాన్ పఠాన్‌కూ ఓసారి చేదు అనుభవం ఎదురైంది. వెంటనే కౌంటర్ ఎటాక్‌తో అఫ్రిదికి ఇర్ఫాన్ సరైన గుణపాఠం చెప్పాడు. 2006లో పాక్ పర్యటనకు వెళ్లినప్పుడు జరిగిన ఆ సంఘటనను ఇర్ఫాన్ గుర్తు చేసుకున్నాడు. అఫ్రిది కాస్త పరుషంగా మాట్లాడేందుకు ప్రయత్నించాడని.. తాను కూడా తగ్గకపోవడంతో సైలెంట్ అయిపోయాడని తెలిపాడు. "మేం 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లాం. అప్పుడు ఇరు జట్ల ఆటగాళ్లు కరాచీ నుంచి లాహోర్‌కు ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించాం. నా సీట్‌లో కూర్చొని ఉండగా అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ.. 'ఎలా ఉన్నావు బాబు?' అన్నాడు. 'నువ్వెప్పుడు నాకు తండ్రిగా మారావు?' అని ప్రశ్నించా. అతడివి పిల్ల చేష్టలు. నాకు స్నేహితుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు వాడాడు. నాకు కాస్త పక్కనే అతడి సీట్. మరోవైపు అబ్దుల్ రజాక్ సీట్‌లో ఉన్నాడు. అప్పుడు రజాక్‌ను 'ఇక్కడ ఏ మాంసం దొరుకుతుంది' అని అడిగా. కొన్ని రకాలను అతడు చెప్పాడు. వెంటనే ఇక్కడ కుక్క మాంసం దొరుకుతుందా? అని ప్రశ్నించా. రజాక్‌తోపాటు అటువైపుగా ఉన్న అఫ్రిది కూడా షాక్ అయ్యాడు. 'హే ఇర్ఫాన్, ఎందుకు అలా అన్నావు?' అని రజాక్ అడిగాడు. అప్పుడు నేను అన్న మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. 'ఏం లేదు. అఫ్రిది కుక్క మాంసం తిన్నాడేమో.. చాలా సమయం నుంచి మొరుగుతూనే ఉన్నాడు' అని అనడంతో అఫ్రిది కాసేపు మారుమాట్లాడలేదు. తర్వాత ఏమన్నా సరే.. ఇదిగో అతడు అరుస్తున్నాడంటూ కామెంట్ చేసేవాడిని. ఆ సంఘటన నుంచి ఇంకెప్పుడూ నాతో మాటల యుద్ధం పెట్టుకోకూడదని అఫ్రిది భావించాడు" అని ఇర్ఫాన్ వివరించాడు.

క్లాసిక్ చీరలో రాశి ఖన్నా చంపేసింది






# డివోషనల్ బ్యాక్ డ్రాప్ లో మరో భారీ సినిమా

గత కొన్నాళ్లుగా ఇండియన్ సినిమాలో పురాణాలకు, డివోషనల్ కు సంబంధించిన కథలపై ఎక్కువ సినిమాలొస్తున్నాయి. సినిమాలు రావడమే కాదు, వాటికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ కూడా దక్కుతుంది. అందుకే పురాణాల ఆధారంగా లేదా దేవుడి కథలపై సినిమాలు తీయాలని అందరికీ ఆసక్తి ఏర్పడుతుంది. ఇప్పటికే ఈ నేపథ్యంలో పలు దేవుళ్లపై సినిమాలు రాగా, ఇప్పుడు మరో సినిమా రెడీ అవుతోంది. ఢిల్లీకి చెందిన ప్రముఖ బోధకుడు జితామిత్ర ప్రభుశ్రీ ఆశీస్సులతో ఓ భారీ సినిమా రూపొందుతుంది. శ్రీజీ ఎంటర్టైన్మెంట్స్, అభయ్ చరణ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మహాకావ్యానికి సంబంధించిన టైటిల్ ను తాజాగా మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను అనిల్ వ్యాస్ నిర్మిస్తున్నారు.

**పాన్ వరల్డ్ మూవీగా..**

11-12 శతాబ్దాల కాలం నాటి మహోబా వైభవాన్ని, శ్రీకృష్ణుడి ఆధ్యాత్మికతను, ధీరత్వాన్ని ఈ సినిమాలో చూపించనున్నారు. శ్రీకృష్ణుడిని ఓ యుద్ధ వీరుడిగా చూపిస్తూ వస్తోన్న మొదటి సినిమాగా ఇది చరిత్రకెక్కుతోంది. ఈ సినిమాకు ముకుంద్ పాండే దర్శకత్వం వహిస్తుండగా, దీన్ని భారీ బడ్జెట్ తో ఓ పాన్ వరల్డ్ మూవీగా తీర్చిదిద్దాలని దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. టైటిల్ ను అనౌన్స్ చేస్తూ మేకర్స్ ఓ చిన్న పోస్టర్ ను రిలీజ్ చేయడంతో పాటూ పలు విషయాలను వెల్లడించారు. త్వరలోనే ఈ సినిమాలో ఎవరెవరు భాగం కానున్నారు? ఏ పాత్రలో ఎవరు కనిపించనున్నారనే విషయాలు కూడా అనౌన్స్ కానున్నాయి. మరి పురాణాల కాలం నాటి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టు ఆడియన్స్ ను ఏ మేర ఆకట్టుకుంటుందో చూడాలి.

స్కై-బ్లూలో సారా అలీ ఖాన్ లక్షీ మూమెంట్స్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com